AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం
epaper.aakshitha.com
www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక
akshithanews akshithatelugudaily
బుధవారం 26, మార్చి 2025 | సంపుటి : 15 సంచిక : 155 | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00 | Nalgonda, Ranga Reddy, Hyderabad, Khammam, Warangal, Mahabub Nagar, Karim Nagar, Amaravathi, Uttarandhra | చీఫ్ ఎడిటర్ : యం.దాస్






# మొత్తం 35 సవరణలకు అనుమతి

## లోక్‌సభలో ఫైనాన్స్ బిల్లుకు ఆమోదం

వార్త 2లో

## కొలువుదీరనున్న

# కొత్త మంత్రులు!!



## 3 న ముహూర్తం ?

వార్త 2లో




ఎప్పుడెప్పుడా అని ఆశావహులు ఎదురుచూస్తోన్న తెలంగాణ కేబినెట్ విస్తరణకు ముహూర్తం దగ్గరపడింది. ఉగాది కానుకగా తెలంగాణ మంత్రి వర్గ విస్తరణకు కాంగ్రెస్ హైకమాండ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. నాలుగు మంత్రి పదవులు, డిప్యూటీ స్పీకర్, చీఫ్‌విప్ పదవుల భర్తీకి ఆమోద ముద్ర పడింది. అయితే కేబినెట్‌లో రెండు బెర్త్‌లను పెండింగ్‌లో పెట్టాలని నిర్ణయించినట్టు తెలుస్తోంది. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్, కేసీ వేణుగోపాల్ ఆధ్వర్యంలో తెలంగాణ సీఎం, కాంగ్రెస్ కీలక నేతలతో ఢిల్లీలో సోమవారం సుదీర్ఘ సమావేశం జరిగింది.

## ఛత్తీస్‌గడ్‌లో

# ఎన్‌కౌంటర్

### మరో ముగ్గురు మావోల హతం

ఛత్తీస్‌గఢ్‌లోని దంతెవాడ జిల్లాలో మంగళవారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మావోయిస్టులను మృతి చెందారు. దళాలు దంతెవాడ, బిజాపూర్ జిల్లాల సరిహద్దులో ఉన్న అడవిలో ఈరోజు ఉదయం 8 గంటల సమయంలో కాల్పులు జరిపారు.



వార్త 2లో

## పోలీసుశాఖతో

# పెట్టుకోవద్దు

### కేటీఆర్‌ను హెచ్చరించిన రాజాసింగ్

ఏ పార్టీ అధికారంలో ఉంటే వారు చెప్పిన విధంగానే పోలీసులు వింటారని, పోలీసు శాఖతో పెట్టుకోవద్దని మాజీ మంత్రి కేటీఆర్‌ను ఎమ్మెల్యే రాజాసింగ్ హెచ్చరించారు.




వార్త 2లో

## అన్నీ

# తప్పుడు లెక్కలే

### మంత్రి శ్రీధర్‌బాబుకు హరీశ్‌రావు సవాల్

కాంగ్రెస్ ప్రభుత్వం దగ్గర అన్నీ తప్పుడు లెక్కలే ఉన్నాయని, ఉపాధ్యాయ ఉద్యోగాల భర్తీపై కాంగ్రెస్ తప్పుడు ప్రచారాలపై అసెంబ్లీలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు ఆగ్రహం వ్యక్తంచేశారు.



వార్త 2లో



2వ పేజీ

# గతంలో చెప్పలే ఇప్పుడెలా?

## గడువుపై గత తీర్పుల్లో స్పష్టత లేదు

## ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ పై సుప్రీం వ్యాఖ్యలు

# హోంశాఖ నా ఫేవరేట్

## కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి : మంత్రి పదవి వస్తదనే అనుకుంటున్నా... కెపాసిటీని బట్టి మంత్రులను ఎంపిక చేయాలని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. తాజాగా మీడియా చిట్‌చాట్‌లో ఆయన తన అభిప్రాయాన్ని వ్యక్త పరిచారు. భువనగిరి ఎంపీ బాధ్యతలు ఇస్తే.. సమర్థవంతంగా నిర్వహించానని గుర్తు చేశారు. తనకు హోంమంత్రి పదవి అంటే ఇష్టమన్నారు. ఏ పదవి వచ్చినా సమర్థవంతంగా నిర్వహిస్తాని తెలిపారు. ప్రజల పక్షాన నిలబడతానని స్పష్టం చేశారు.. నిన్న ఢిల్లీలో సీరియస్ గానే కేబినెట్ పై చర్చ జరిగినట్లు ఉందన్నారు. తెలంగాణ క్యాబినెట్ విస్తరణకు ముహూర్తం దాదాపుగా ఖరారు అయిందే. ఉగాది నాటికి విస్తరణ పూర్తి చేయాలని భావిస్తున్నట్లు– సమాచారం. గత ఏడాదిన్నరగా విస్తరణకు సంబంధించి అనేక ఊహగానాలు వినిపించినప్పటికీ తాజాగా అధిష్టానం గ్రీన్ సిగ్నల్ ఇచ్చేందుకు రంగం సిద్ధమైంది. క్యాబినేట్ విస్తరణతో పాటు ఇతర పదవులు... నామినేటెడ్ పోస్టుల నిర్ణయం తీసుకోనున్నారు.






# మద్యం ఆదాయం ఎలా పెంచారో తెలుసు

## వేముల ప్రశ్నలకు మంత్రి జూపల్లి సమాధానం

2వ పేజీ

# ఎస్ఎల్‌బీసీ ఘటనలో మరో మృతదేహం లభ్యం

2వ పేజీ



## ఘట్‌కేసర్ రైల్వే బ్రిడ్జికి

# తొలగిన అడ్డంకులు

## 50లక్షలు మంజూరు చేసిన భట్టి

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి చొరవతో ఘట్‌కేసర్ రైల్వే బ్రిడ్జి పనులకు నిధులు మంజూరయ్యాయి. అర్ధాంతరంగా పనులు నిలిచిపోయి పెండింగ్‌లో ఉన్న ఘట్‌కేసర్ రైల్వే బ్రిడ్జి పనుల నిమిత్తం ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క రూ.50లక్షలను మంజూరు చేశారు. దీనిపట్ల ఘట్‌కేసర్ జేఏసీ, మున్సిపల్ బీఆర్ఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. పెండింగ్‌లో ఉన్న రైల్వే బ్రిడ్జి పనులను పూర్తి చేసేందుకు సహకరించాలని ఘట్‌కేసర్ మున్సిపల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు బండారి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు మాజీ మంత్రి మల్లారెడ్డినికి కలిసి వినతిపత్రం అందజేశారు. దీంతో డిప్యూటీ– సీఎం భట్టివిక్రమార్కను మల్లారెడ్డి కలిసి సమస్యను వివరించారు. దీనికి సానుకూలంగా స్పందించిన భట్టి విక్రమార్క.. రూ.50 లక్షలను మంజూరు చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. నిధులు మంజూరు చేయడం పట్ల భట్టి విక్రమార్క, మల్లారెడ్డికి ఘట్‌కేసర్ జేఏసీ చైర్మన్ మారం లక్ష్మారెడ్డి, సభ్యులు, మున్సిపల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు బండారు శ్రీనివాస్ గౌడ్, పలువురు కౌన్సిలర్లు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా బండారి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. మాజీ మంత్రి మల్లారెడ్డి చొరవతోనే బ్రిడ్జ్ నిర్మాణం 80 శాతం పూర్తయిందని తెలిపారు. తన సొంత నిధులను కూడా బ్రిడ్జ్ నిర్మాణానికి కేటాయించడం ఆయన గొప్పతనానికి నిదర్శనం కొనియాడారు. బ్రిడ్జి నిర్మాణం పూర్తయ్యేంతవరకు సహకారం అందిస్తారని జేఏసీ, బీఆర్ఎస్ నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.



# ఛత్తీస్‌గడ్‌లో ఎన్‌కౌంటర్

## మరో ముగ్గురు మావోల హతం

**రాయపూర్, అక్షిత ప్రతినిధి :**

ఛత్తీస్‌గఢ్‌లోని దంతెవాడ జిల్లాలో మంగళవారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మావోయిస్టులను మృతి చెందారు. ఈ ఘటనకు సంబంధించి పోలీసు అధికారులు తెలిపిన వివరాల ప్రకారం... యాంటీ మావోయిస్ట్స్ ఆపరేషన్‌లో భాగంగా భద్రతా దళాలు దంతెవాడ, బిజాపూర్ జిల్లాల సరిహద్దులో ఉన్న అడవిలో ఈరోజు ఉదయం 8 గంటల సమయంలో కాల్పులు జరిపారు. మావోయిస్టులకు, భద్రతా దళాలకు జరిగిన ఎదురుకాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు మృతి చెందారు. సంఘటనా స్థలం నుంచి ముగ్గురు మావోయిస్టుల మృతదేహాలతోపాటు– తుపాకులను, పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నట్లు– పోలీసులు తెలిపారు. ఇంకా ఆపరేషన్ కొనసాగుతుందని, పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని పోలీసు అధికారులు తెలిపారు.కాగా, ఈ నెల 20వ తేదీన బీజాపూర్, కాంకేర్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 22 మంది మావోయిస్టులు మృతి చెందిన సంగతి తెలిసిందే.

# పోలీసుశాఖతో పెట్టుకోవద్దు

## కేటీఆర్‌ను హెచ్చరించిన రాజాసింగ్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ఏ పార్టీ అధికారంలో ఉంటే వారు చెప్పిన విధంగానే పోలీసులు వింటారని, పోలీసు శాఖతో పెట్టుకోవద్దని మాజీ మంత్రి కేటీఆర్‌ను ఎమ్మెల్యే రాజాసింగ్ హెచ్చరించారు. గత ప్రభుత్వ హయాంలో అప్పటి మంత్రి కేటీఆర్ ఆదేశంతో ఎంపీగా ఉన్న రేవంత్ రెడ్డిని అరెస్ట్ చేశారని గుర్తుచేశారు. ఏకంగా రేవంత్ రెడ్డి బెడ్‌రూమ్‌లోకి చొచ్చుకెళ్లి మరీ పోలీసులు ఆయనను అరెస్ట్ చేసి జైలుకు పంపారని అన్నారు. అయితే ఇప్పుడు రేవంత్ రెడ్డి సీఎం అయిన తర్వాత కూడా.. ఆ సమయంలో తనను అరెస్ట్ చేసిన వారిని ఏమీ చేయలేదని తెలిపారు. కానీ 'మేము అధికారంలోకి వచ్చాక రిటైరైన పోలీసుల మీద కూడా చర్యలు తీసుకుంటాం' అని ఇప్పుడు కేటీఆర్ అంటున్నారని ఎవరు అధికారంలో ఉంటే వాళ్లు చెప్పిన విధంగా పోలీసులు లీగల్‌గానే పనిచేస్తారని... ఆ విషయం మర్చిపోయారా కేటీఆర్ అని ప్రశ్నించారు. బీజేపీ కార్యకర్తలపై ఎన్నో కేసులు పెట్టి పోలీసులు జైలుకు పంపిస్తున్నారని... బీజేపీ కార్యకర్తలపై లాఠీచార్జ్‌కు చూశారన్నారు. తనపై పీడీ యాక్ట్ పెట్టి జైలుకు కూడా పంపించారని రాజా సింగ్ గుర్తుచేశారు. అయితే ఇందులో షాకింగ్ విషయం ఏంటంటే.. తనపై పీడీ యాక్ట్ పెట్టి జైలుకు పంపించే సమయంలో సొంత పార్టీ నేతలు, కొంతమంది బీజేపీ అధికారులు.. పోలీసులకు మద్దతుగా నిలిచారన్నారు. ఈ విషయాన్ని ఓ పోలీస్ అధికారే స్వయంగా తనతో చెప్పారన్నారు. అయితే తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వచ్చాక.. తనను అరెస్ట్ చేసిన పోలీసు అధికారులను, బీజేపీ అధికారులను ఏం చేయాలని ప్రశ్నించారు.

# అన్నీ తప్పుడు లెక్కలే

## మంత్రి శ్రీధర్‌బాబుకు హరీశ్‌రావు సవాల్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

కాంగ్రెస్ ప్రభుత్వం దగ్గర అన్నీ తప్పుడు లెక్కలే ఉన్నాయని, ఉపాధ్యాయ ఉద్యోగాల భర్తీపై కాంగ్రెస్ తప్పుడు ప్రచారాలపై అసెంబ్లీలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు ఆగ్రహం వ్యక్తంచేశారు. తాము ఒక్క టీచర్ పోస్టు కూడా భర్తీ చేయలేదని నిరూపించగలవా అని శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబుకు హరీశ్ రావు సవాల్ విసిరారు. బీఆర్ఎస్ హయాంలో ఒక్క టీచర్ పోస్టు భర్తీ జరగలేదని మంత్రి శ్రీధర్ బాబు సత్యదూరం మాటలు మాట్లాడారు. నేను ఛాలెంజ్ వేస్తున్నా.. బీఆర్ఎస్ హయాంలో 26 వేల ఉపాధ్యాయ నియామకాలు జరిగాయి.. 8 వేల ఉద్యోగాలు పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా, మరో 18 వేల ఉద్యోగాలు గురుకులాల్లో నియామకాలు చేసినం. 26 వేల టీచర్ పోస్టులను భర్తీ చేస్తే ఒక్కటి కూడా భర్తీ చేయలేదని శ్రీధర్ బాబు మాట్లాడడం సరికాదు. ఇక రెండో విషయానికి వస్తే.. ఎన్ని స్కూళ్లు మూతపడ్డాయని మా సబితక్క అడిగితే.. 79 స్కూల్స్ తెరిపించామని బాగానే చెప్పారు. కానీ కాంగ్రెస్ పాలనలో మూతబడ్డ 1913 స్కూళ్ల సంగతి ఎందుకు మాట్లాడరని అడుగుతున్నానని మంత్రి శ్రీధర్‌బాబును హరీశ్‌రావు ప్రశ్నించారు.

# పోలీసు విచారణకు రీతుచౌదరి గైర్హాజరు

## కోర్టును ఆశ్రయించిన విష్ణుప్రియ

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

బెట్టింగ్ యాప్స్‌పై విచారణ కొనసాగుతుంది.ఈక్రమంలో బెట్టింగ్ యాప్స్ వ్యవహారానికి సంబంధించి తమ ఎదుట విచారణకు రావాలంటూ రీతూ చౌదరి, విష్ణుప్రియకు ఇప్పటికే పోలీసులు నోటీసులు ఇచ్చారు. గత గురువారం ఇద్దర్నీ కూడా పోలీసులు విచారించి స్టేట్‌మెంట్‌ను రికార్డు చేశారు. అలాగే మరోసారి విచారణకు రావాలని ఇద్దరికి సమాచారం ఇచ్చారు. మంగళవారం ఉదయం 11 గంటలకు పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌కు హాజరుకావాలంటూ చెప్పగా... ఇప్పటి వరకు విష్ణుప్రియ, రీతూ చౌదరి విచారణకు రాలేదు. ఓవైపు విచారణకు రావాలని పోలీసులు నోటీసులు ఇచ్చినప్పటికీ యాంకర్ విష్ణుప్రియ మాత్రం హైకోర్టులో పిటిషన్ వేశారు. తనపై మియాపూర్ పోలీస్‌స్టేషన్‌తో పాటు పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో బెట్టింగ్ వ్యవహారానికి సంబంధించి రెండు ఎఫ్ఐఆర్‌లు నమోదు అయ్యాయని, ఈ రెండింటినీ క్వాష్ చేయాలంటూ హైకోర్టులో యాంకర్ పిటిషన్ వేశారు. మంగళవారం మధ్యాహ్నం తర్వాత విష్ణుప్రియ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగే అవకాశం ఉంది. ఈ క్రమంలో కోర్టు ఆదేశాల మేరకు విష్ణుప్రియ విషయంలో ముందుకు వెళ్లాలని పోలీసులు భావిస్తున్నట్లు తెలుస్తోంది. అలాగే యూట్యూబర్ రీతూ చౌదరిని కూడా విచారణకు రావాల్సిందిగా పంజాగుట్ట పోలీసులు స్పష్టం చేయగా.. ఇప్పటి వరకు కూడా ఆమె విచారణకు రాలేదు. గతంలో విచారణకు రావాలని నోటీసులు ఇచ్చినప్పుడు కూడా రీతూ చౌదరి మూడు గంటలకు హాజరయ్యారు. మంగళవారం ఉదయం 11 గంటలకు విచారణకు రావాలని చెప్పినప్పటికీ రీతౌ చౌదరి గైర్హాజరయ్యారు. ఈ క్రమంలో ఆమెకు మరోసారి నోటీసులు ఇచ్చి విచారణకు పిలిచే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# అర్ధరాత్రి బిర్యానీ సెంటర్ పేలుడు

## ఘటనపై విచారణ చేస్తున్న పోలీసులు

**నల్లగొండ, అక్షిత ప్రతినిధి :**

ఓ బిర్యానీ సెంటర్‌లో అర్ధరాత్రి భారీ పేలుడు సంభవించడంతో చుట్టుపక్కలవారు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఈ సంఘటన నల్లగొండలోని హైదరాబాద్ రోడ్డులోని పూజిత అపార్ట్మెంట్ ఎదురుగా ఉన్న హాట్ బకెట్ బిర్యానీ సెంటర్‌లో చోటుచేసుకుంది. పేలుడు ధాటికి షెటర్ గేటుతోసహా లోపల ఉన్న సామాన్లు రోడ్డుపై చెల్లా చెదురుగా పడ్డాయి. అర్ధరాత్రి సమయంలో ఈ ఘటన చోటుచేసుకోవడంతో ఎవరికి ఎలాంటి ప్రమాదం జరుగలేదు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. పేలుడుకు గల కారణాలు తెలియరాలేదు. అయితే గ్యాస్ సిలిండర్ పేలిందా లేదా షార్ట్ సర్క్యూట్ అయ్యిందా అనే కోణంలో పోలీసుల దర్యాప్తు చేస్తున్నారు. రంజాన్ మాసం సందర్భంగా అర్ధరాత్రి వరకు షాప్ తెరిచే ఉన్నదని, షాప్ బంద్‌చేసిన 15 నిమిషాలకు ఈ పేలుడు జరిగినట్లు పోలీసులు తెలిపారు. గ్యాస్ సిలిండర్ అయితే ఏమీ పేలలేదని, మరేదైనా కుట్ర కోణం దాగి ఉందా అని పోలీసులు ఆరాతీస్తున్నారు.

# గతంలో చెప్పలే ఇప్పుడెలా?

## గడువుపై గత తీర్పుల్లో స్పష్టత లేదు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ పై సుప్రీం వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ విచారణను సుప్రీం కోర్టు ఏప్రిల్ 2కు వాయిదా వేసింది. విచారణ సందర్భంగా సుప్రీం ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. గతంలో ఫిరాయింపుల వ్యవహారాల్లో ముగ్గురు, ఐదుగురు రాజ్యాంగ ధర్మాసనాలు చర్య తీసుకునేందుకు తగిన సమయం అని చెప్పలేదని.. అలాంటప్పుడు వాటిని కాదని తామెలా వెళ్లగలమని సుప్రీం ప్రశ్నించింది. ఉన్నత ధర్మాసనాల తీర్పులను తిరిగి ఎలా రాయగలం అంటూ జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం.. పిటిషనర్ల తరపు న్యాయవాదులను ప్రశ్నించింది. పార్టీ మారిన ఎమ్మెల్యేలకు సంబంధించి అనర్హత పిటిషన్లపై సుప్రీం కోర్టులో మంగళవారం విచారణ జరిగింది. జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారించింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తరవున సీనియర్ న్యాయవాది అరియామా వాదనలు వినిపిస్తున్నారు. ముగ్గురు ఎమ్మెల్యేపై వేరు వేరుగా ఫిర్యాదు చేసినా స్పీకర్ స్పందించలేదని.. నోటీసు కూడా ఇవ్వలేదన్నారు. ఒక ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ తరపున లోకసభ ఎన్నికల్లో పోటీ– చేసి ఓడిపోయారని దానం నాగేందర్ గురించి ధర్మాసం దృష్టికి తీసుకొచ్చారు న్యాయవాది. ఆ తర్వాత కూడా బీఆర్ఎస్‌లోనే ఉన్నామంటున్నారని తెలిపారు. ఫిర్యాదులపై ఏం చేస్తారో... నాలుగు వారాల్లో షెడ్యూల్ చేయమని మాత్రమే హైకోర్టు గతంలో ఆదేశాలు ఇచ్చిందని.. అయినప్పటికీ స్పీకర్ పార్టీ మారిన వారికి నోటీసులు ఇవ్వలేదన్నారు. సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసి.. విచారణ సందర్భంగా ధర్మాసనం కొన్ని వ్యాఖ్యలు చేసిన తర్వాతే నోటీ–సు ఇచ్చారన్నారు. ఈ ఏడాది ఫిబ్రవరి 13న మూడు వారాల్లో రి÷–లపై ఇవ్వాలని స్పీకర్ నోటీసు ఇచ్చారన్నారు. ఇప్పటికి మూడు వారాలు అయ్యిందని.. ఆ మూడు వారాలు, నోటీ–సులు ఎటు–వెళ్లాయో తెలీదని కౌశిక్ రెడ్డి న్యాయవాది తెలిపారు. తాము ఫిర్యాదు చేసి దాదాపు ఏడాది పూర్తి అయిందని.. ఇప్పటికీ స్పీకర్ షెడ్యూల్ కూడా చేయలేదని న్యాయవాది సుందరం కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అయితే పార్టీ ఫిరాయింపులకు వార్షికోత్సవం అయ్యిందా అని న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ నవ్వుతూ చెప్పారు. స్పీకర్ క్వాషి జ్యూడిషియరీ అధికారాలతో ఉన్నారని.. రాజ్యాంగ పరిరక్షణకు కట్టు–బడి ఉండాలని.. రాజ్యాంగం కల్పించిన హక్కులు, అధికారాలను కూడా పరిరక్షించాల్సిన బాధ్యత స్పీకర్‌పై కూడా ఉందని న్యాయవాది సుందరం తెలిపారు. ఒకవేళ అది జరగడం లేదు అని భావిస్తే హైకోర్టు, సుప్రీంకోర్టును ఆశ్రయించడానికి కూడా రాజ్యాంగం అవకాశం కల్పించిందన్నారు. అలాంటి సందర్భంలో.. రాజ్యాంగ పరిరక్షకులుగా కోర్టులు జోక్యం చేసుకోవచ్చని చెప్పుకొచ్చారు. స్పీకర్ క్వాషీ జ్యూడిషియరీ అధికారాలతో ఒక ట్రిబ్యునల్‌గా స్పీకర్ వ్యవహరించాలన్నారు. స్పీకర్ అధికారాల్లోకి వెళ్లాలని, ఆయన విధుల్లో జోక్యం చేసుకోవాలని కోరడం లేదని... కానీ, రాజ్యాంగ విధులు నిర్వర్తించాలని మాత్రమే తాము కోరుతున్నామన్న న్యాయవాది సుందరం వాదనలు వినిపించారు. ఈ సందర్భంగా ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. గతంలో ఇలాంటి వ్యవహారాల్లో ముగ్గురు, ఐదుగురు రాజ్యాంగ ధర్మాసనాలు కూడా స్పీకర్‌ను తగిన సమయం అని స్పష్టంగా చెప్పలేదన్నారు. అలాంటప్పుడు తాము వాటిని కాదని ఎలా ముందుకు వెళ్లగలమని.. ఉన్నత ధర్మాసనాల తీర్పులను తిరిగి రాయలేం కదా అంటూ జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం అభిప్రాయపడింది. న్యాయవాది సుందరం మాట్లాడుతూ... తగిన సమయం అనే విషయంలో ఒక్కో కేసులో ఒక్కో విధంగా నిర్ణయాలు జరిగాయన్నారు. కానీ, మూడు నెలల్లో నిర్ణయం తీసుకుని అమలు చేయాలని ఒక తీర్పులో సుప్రీంకోర్టు చెప్పిందని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. గతంలో రాజేంద్ర సింగ్ రాణా కేసులో కోర్టు జోక్యం చేసుకుందని... కేవలం నాలుగు వారాల్లోనే నిర్ణయం కూడా జరిగి పోయిందని తెలిపారు. రాజేంద్ర సింగ్ రాణా కేసులో మూడు నెలలు కాదని.. నాలుగు వారాలే అని స్పష్టం చేయడంతో.. అనర్హత వేటు– పడిందని ఆర్యామ సుందరం వెల్లడించారు. మరో కేసులో... తగిన సమయం అంటే నిర్ణయం స్పీకర్ మాత్రమే తీసుకోవాల్సి ఉంటు–ందనిని చెప్పిందని చెబుతూ.. పాడి కౌశిక్ రెడ్డి తరపున న్యాయవాది అరియామా సుందరం వాదనలను ముగించారు. అనంతరం తదుపరి విచారణను సుప్రీం ధర్మాసనం వాయిదా వేసింది. బీఆర్ఎస్ తరపు న్యాయవాదులు సుమారు రెండు గంటల పాటు– సుదీర్ఘంగా వాదనలు వినిపించారు. సుప్రీంకోర్టులో బీఆర్ఎస్ తరపు వాదనలు ముగియగా.. తదుపరి విచారణను ధర్మాసనం ఏప్రిల్ 2కు వాయిదా వేసింది.

# మద్యం ఆదాయం ఎలా పెంచారో తెలుసు

## వేముల ప్రశ్నలకు మంత్రి

## జూపల్లి సమాధానం

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

బెల్టు షాపులు పెంచిన ఘనత బిఆర్ఎస్ దేనని ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. మంగళంవారం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో బీఆర్ఎస్ నాయకులపై మంత్రి జూపల్లి మండిపడ్డారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి అడిగిన మద్యం అమ్మకాలపై ప్రశ్నకు జూపల్లి సమాధానం ఇస్తూ గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం 2014లో రూ. 9,000 కోట్లు ఉన్న మద్యం ఆదాయాన్ని 2023 వరకు రూ. 34,000 కోట్లకు ఎలా పెంచిందో అందరికీ తెలుసన్నారు. చట్టవిరుద్ధంగా బెల్ట్ షాపులను పెంచి వాటి ద్వారా అక్రమంగా మద్యం అమ్మించారని ఆరోపించారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం మద్యం స్మగ్లింగ్ ఆపడానికి దాడులు చేస్తోందని, ఫామ్ హౌస్‌లలో మద్యం తాగడాన్ని నిషేధించిందని సమాధానమిచ్చారు. ప్రశాంత్ రెడ్డి అడిగిన మరో ప్రశ్నకు రోడ్డు భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సమాధానం ఇస్తూ ఆర్ఆర్ఆర్ పనుల కోసం భూసేకరణ పనులకు అనుమతి వచ్చిందని, నిధుల విడుదలకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని త్వరలోనే కలుస్తున్నామని చెప్పారు. విపక్ష నేతల నియోజకవర్గాల్లో రోడ్ల మరమ్మత్తుల కోసం నిధులు మంజూరు చేయడం లేదనేది అబద్ధం అని, హరీష్ రావు, కేటీ–ఆర్ నియోజకవర్గాల్లో రోడ్ల మరమ్మత్తుల కోసం, నూతన రోడ్లకు సరిపడా నిధులు కేటాయిస్తున్నామని వెంకటరెడ్డి సమాధానమిచ్చారు.

# కొలువుదీరనున్న కొత్త మంత్రులు!!

## 3 న ముహూర్తం ?

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ఎప్పుడెప్పుడా అని ఆశావహులు ఎదురుచూస్తోన్న తెలంగాణ కేబినెట్ విస్తరణకు ముహూర్తం దగ్గరపడింది. ఉగాది కానుకగా తెలంగాణ మంత్రి వర్గ విస్తరణకు కాంగ్రెస్ హైకమాండ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. నాలుగు మంత్రి పదవులు, డిప్యూటీ స్పీకర్, చీఫ్‌విప్ పదవుల భర్తీకి ఆమోద ముద్ర పడింది. అయితే కేబినెట్‌లో రెండు బెర్తలను పెండింగ్‌లో పెట్టాలని నిర్ణయించినట్టు తెలుస్తోంది. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్, కేసీ వేణుగోపాల్ ఆధ్వర్యంలో తెలంగాణ సీఎం, కాంగ్రెస్ కీలక నేతలతో ఢిల్లీలో సోమవారం సుదీర్ఘ సమావేశం జరిగింది. సీఎం రేవంత్ రెడ్డి, తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, మంత్రులు భట్టి విక్రమార్క, ఉత్తమ్‌కుమార్, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్.. అధిష్టానంతో భేటీ అయ్యారు. తెలంగాణలో ప్రభుత్వ పథకాల అమలు తీరును వివరించారు. పార్టీ బలోపేతంపై కూడా సుదీర్ఘంగా చర్చించారు. అన్ని విషయాలతో పాటు కేబినెట్ విస్తరణపై కూడా చర్చ జరిగిందని మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. మార్పు నినాదంతో కాంగ్రెస్ అధికార పగ్గాలు చేపట్టి ఏడాదిన్నరయింది. అదిగో ఇదిగో అంటూ కేబినెట్ విస్తరణ ఆశవహులను ఊరిస్తూనే ఉంది. ప్రస్తుతం సీఎం సహా 12 మంత్రులు వున్నారు. లెక్క ప్రకారం కేబినెట్‌లో మరో ఆరుగురికి చోటు వుంటుంది. రెండు పెండింగ్‌లో పెట్టాలనే నిర్ణయం జరిగినట్టు చర్చజరుగుతోంది.ఆ లెక్కన మంత్రి పదవి దక్కనున్న ఆ నలుగురు ఎవరన్నది ఆసక్తికరంగా మారిందిప్పుడు. సామాజిక సమీకరణాల ప్రకారం ఎస్టీ లంబాడకోటాలో తనకు మంత్రి పదవి ఇవ్వాలని దేవరకొండ ఎమ్మెల్యే బాలూనాయక్ తన ఆవాజ్ విన్పించడం సహా సీనియర్ నేత జానారెడ్డి అండదండలతో గట్టిగా ప్రయత్నాలు చేశారనేది టాక్.. అల్రెడీ నల్లగొండ జిల్లా నుంచి కేబినెట్‌లో రెడ్డి సామాజిక వర్గం నుంచి ఇద్దరు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఫిర్‌బీ తనకు చాన్స్ పక్కా అనే ధీమాతో ఉన్నారు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. మరోవైపు వివేక్ వెంకటస్వామి, పెద్దల సభ నుంచి అద్దంకి దయాకర్, విజయశాంతికి అవకాశం వుండొచ్చనే ప్రచారం తెరపైకి రానే వచ్చింది. ప్రొఫెసర్ కోదండరామ్ పేరు కూడా పరిశీలనలో ఉందనే ప్రచారం జరిగింది. ఇక మంత్రి పదవి లేకపోవడం వల్లే రంగారెడ్డి జిల్లాకు అన్యాయం జరుగుతుందంటూ తనకు కేబినెట్‌లో చోటివ్వాలని చెప్పకనే చెప్పారు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి .తనకు చాన్స్ ఇవ్వకపోతే రాజీనామా చేస్తానంటూ అలకాస్త్రం కూడా ప్రయోగించారు.. ఇక మైనార్టీ కోటా నుంచి కూడా కాంపిటేషన్ ఎక్కువగానే ఉంది. లైన్‌లో అలా ఎందరో ఆశవహులు ఉన్నారు. మరి వారిలో కేబినెట్ బెర్త్ చేజిక్కించుకునే ఆ నలుగురు ఎవరు? ఉగాది తెలంగాణ కేబినెట్ విస్తరణ ఖాయమనే సంకేతాలయితే వచ్చేశాయి. మరోవైపు ఏప్రిల్ 8,9న గుజరాత్‌లో జరిగే ఏఐసీసీ సమావేశాల కోసం రణదీప్ సూర్జేవాల నేతృత్వంలో 15 మందితో కమిటీ నియమించారు. అందులో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు చోటు దక్కింది. మరి ఉగాది వేళ మంత్రిగిరికి సంబంధించి తీపి కబురు ఎవరికి? టఫ్ కాంపిటేషన్ నేపథ్యంలో రాజపూజ్యం–అవమానాలు.. అసంతృప్తులు ఏ రేంజ్‌లో ఉంటాయోననే దానిపై కాంగ్రెస్ పార్టీలో చర్చ మొదలైంది.

# ఎస్ఎల్‌బీసీ ఘటనలో మరో మృతదేహం లభ్యం

**మహబూబ్‌నగర్, అక్షిత ప్రతినిధి :**

ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో గత ఫిబ్రవరి 22న టన్నెల్ నందు ప్రమాదం జరుగగా ఎనిమిది మంది కార్మికులు, ఇంజనీర్లు, మిషన్ ఆపరేటర్లు చిక్కుకొని జలసమాధి అయ్యారు. ప్రమాదం జరిగిన నాటి నుంచి పలు రెస్క్యూ టీంలు రేయింబవళ్లు వారి ఆచూకీం కోసం పనిచేస్తున్నాయి. ఈ క్రమంలోనే మరో కార్మికుడి మృతదేహం ఆచూకీ లభ్యమైనది. టన్నెల్‌లో సహాయక చర్యలు కొనసాగిస్తున్న రెస్క్యూ సిబ్బందికి టిబిఎం మిషన్ కింద కన్వేయర్ బెల్టు డ్రమ్‌కు 40 మీటర్ల దూరంలో మృతదేహం ఆనవాళ్లు కనిపించాయి. టన్నెల్ నందు మినీ జెసిపి ద్వారా శిథిలాలు తొలగించడం, మట్టి బురదను బయటకు పంపడం సహాయక చర్యలు కొనసాగుతుండగా శిథిలాల కింద మృతదేహం ఆనవాళ్లు కనిపించాయి. అట్టి మృతదేహం పూర్తిగా కుళ్ళిపోయి ఉండడం, ఆ ప్రదేశం భరించలేని దుర్వాసన వస్తుండడంతో మిగిలిన ఆరుగురి మృతదేహాలు కూడా అదే ప్రదేశంలో ఉండే అవకాశం ఉంటుందని అనుమానిస్తున్నారు. రెస్క్యూ బృందాలు దుర్వాసన వస్తుండడంతో స్ప్రే బాటిల్స్ తీసుకొని లోపలికి వెళ్లారు. మృతదేహాన్ని బయటకు తీయడానికి టిబిఎం మిషన్ పరికరాలు గ్యాస్ కట్టర్ ద్వారా తొలగించడం, మృతదేహం చుట్టూ భారీగా పేరుకుపోయిన శకలాలు, మట్టి బురద తొలగించడం లాంటి సహాయక చర్యలు వేగవంతం చేసి మృతదేహాన్ని బయటకు తీసుకొచ్చారు. మృతుడిని ఉత్తరప్రదేశ్‌కు చెందిన ప్రాజెక్టు ఇంజినీర్ మనోజ్ కుమార్‌గా గుర్తించారు. అనంతరం డెడ్‌బాడీని పోస్టుమార్టం నిమిత్తం నాగర్‌కర్నూల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. శవపరీక్ష అనంతరం డెడ్‌బాడీని మనోజ్ కుటుంబ సభ్యులకు అప్పగించనున్నారు.

# మొత్తం 35 సవరణలకు అనుమతి

## లోక్‌సభలో ఫైనాన్స్ బిల్లుకు ఆమోదం

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

ఆన్ లైన్ ప్రకటనలపై 6 శాతం డిజిటల్ పన్నును రద్దు చేయడంతో పాటు 35 ప్రభుత్వ సవరణలతో ఫైనాన్స్ బిల్లు 2025ను లోక్ సభ ఆమోదించింది. దీంతో బడ్జెట్ ఆమోదం పక్రియ లోక్‌సభలో పూర్తయింది.ఇక రాజ్యసభలో ఫైనాన్స్ బిల్లు పై చర్చ జరగనున్నది. రాజ్యసభ కూడా ఆమోదిస్తే 2025–26 బడ్జెట్ ఆమోదం పక్రియ పూర్తయినట్లే.. 2025 ఏప్రిల్ 1 నుంచి ప్రారంభమయ్యే ఆర్థిక సంవత్సరానికి కేంద్రం స్పాన్సర్ చేస్తున్న పథకాలకు రూ 5,31,850.21 కేటాయించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఈ కేటాయింపు రూ. 4,15,356.25 కోట్లు–మాత్రమే. కేంద్ర ప్రభుత్వ రంగ పథకాలకు ఈ ఆర్థిక సంవత్సరంలో రూ. 16.29 లక్షల కోట్లు–కేటాయించారు. కొత్త ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రాల వాటా, గ్రాంట్లు–, రుణాలు, కేంద్రం ప్రాయోజిత పథకాల కింద విడుదల చేసే మొత్తంతో సహా రాష్ట్రాలకు బదిలీ అయ్యే నిధులు రూ. 25,01,284 కోట్లు–. అలాగే 2025–26 ఆర్థిక సంవత్సరానికి ద్రవ్యలోటు– 4.4శాతంగా అంచనా వేస్తున్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ద్రవ్యలోటు– 4.8 శాతంగా అంచనావేశారు. 2025–26 ఆర్థిక సంవత్సరంలో స్థూల జాతీయ ఉత్పత్తి (జిడిపి) రూ. 3,56,97,923 కోట్లు–గా అంచనా వేశారు. జాతీయ గణాంక సంస్థ విడుదల చేసిన ఈ ఆర్థిక సంవత్సరానికి సవరించిన అంచనాల ప్రకారం జిడీపీ రూ. 3,24,11,406 కోట్లు–. అంటే కొత్త ఆర్థిక సంవత్సరంలో జిడీపీ 10.1 శాతం ఎక్కువగా ఉంటుందని అంచనా.

# కాంగ్రెస్‌తోనే పేదల సంక్షేమం

## ఏయంసీ మాజీ డైరెక్టర్ శేరి వెంకట్‌రెడ్డి



**అందోలు, అక్షిత ప్రతినిధి :**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారలో ఉంటేనే పేదలకు సంక్షేమ పథకాలు అందుతాయని జోగిపేట మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ శేరి వెంకట్‌రెడ్డి అన్నారు. మంగళవారం కన్‌సాన్‌పల్లి గ్రామానికి మంజూరైన తొమ్మిది కల్యాణలక్ష్మీ చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో పేదలందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారంటీలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు. మహిళలకు ఉచిత ప్రయాణం, ఆరోగ్యశ్రీ రూ.10 లక్షలకు పెంపు, రూ.2 లక్షల రుణమాఫీ, రూ.500 కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు గృహజ్యోతి పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాబోయే రోజుల్లో పేదలకు మరిన్ని సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. ప్రజల ప్రతి అవసరాన్ని తీర్చడమే ధ్యేయంగా సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళ్తుందన్నారు. ప్రజా పాలనలో అభివృద్ధి, సంక్షేమ ఫలాలు, ప్రతిఒక పేద వాడికి అందించేలా కృషి చేస్తుందన్నారు. కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పెంపు బిల్లు, ఎస్సీ వర్గీకరణ బిల్లులను అసెంబ్లీలో ఆమోదించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు. తెలంగాణ అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ బిల్లు విప్లవాత్మకమైన చర్య అని అలాగే ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించడం గొప్ప విషయమన్నారు. వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా నాయకత్వంలో నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో అనేక అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. పదేళ్లలో కనీసం మరమ్మతులకు నోచుకోలేక పూర్తిగా ధ్వంసమై ప్రయాణం నరకయాతనంగా ఉందని మండిపడ్డారు. కానీ ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు సౌకర్యవంతమైన రోడ్లు ఉండాలనే సంకల్పంతో కూడా నోచుకోని రోడ్లకు నేడు మహర్దశ తీసుకురాబోతున్నామన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శివరాజ్, మాజీ ఎంపిటీసీ బాలయ్య, నాయకులు మహిపాల్, మొరబోయిన క్రిష్ణ,కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు వీరన్నా, రామన్నగారి నర్సింలు, బి.శ్రీనివాస్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# సెంట్రల్ డ్రగ్ వేర్ హౌస్‌ను ఆకస్మికంగా పరిశీలించిన కలెక్టర్ డాక్టర్ సత్య శారద





**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ పట్టణంలోని రంగశాయిపేట యూపీహెచ్ సి ప్రాంగణంలో గల కేంద్ర ఔషధ గిడ్డంగి (సెంట్రల్ డ్రగ్ వేర్ హౌస్) ను మంగళవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఔషధాల స్టాక్ రిజిస్టర్లు, సిబ్బంది హాజరు రిజిస్టర్ పరిశీలించారు. అనధికారికంగా విధులకు గైరుహజరైనసూపర్వైజర్ నాగమణి ను, విధులు సక్రమంగా నిర్వహించని ప్యాకర్ చక్రపాణి లకు షో కాజ్ నోటీసులు జారీ చేయాలని, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు టిజిఎంఐడిసి ను కలెక్టర్ చారవాణి లో ఆదేశించారు. కలెక్టర్ వెంట వరంగల్ తహసీల్దార్ మహ్మద్ ఇక్బాల్, యూపీహెచ్ సి. మెడికల్ ఆఫీసర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనుల పరిశీలన...!

## పలుగు, పార పట్టి పని చేసిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్...!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

ఆయన ఓ జిల్లా పాలనాధికారి. ప్రజలతో మమేకమవుతూ, ఎందరికో ఆదర్శంగా, నిర్వచనంగా నిలుస్తూ పలుగు, పార చేత పట్టి కూలీలతో కలిసి పని చేశారు. మంగళవారం, జిల్లాలోని రఘునాథపల్లి మండలంలోని గోవర్ధనగిరి గ్రామ శివారులో జరుగుతోన్న ఉపాధి హామీ పథకం కింద ఆర్సీబీ రోడ్డు పనులను పరిశీలించారు. అక్కడ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ స్వయంగా కూలీలతో కలిసి ఈ కూలీ పని చేశారు. అలాగే కూలీల సమస్యలు, కల్పిస్తున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. కూలీల కుటుంబ వివరాలు, ఉపాధి హామీ కూలీ డబ్బులు, పని వేళలు, తదితరాల విషయాలను అడుగుతూ, వారితో హాయిగా ముచ్చటిస్తూ, స్ఫూర్తిని కలిగించారు. ఈ సందర్భంగా ఎంత మంది ఇక్కడ ఈ కూలీ పనులు చేస్తున్నారు? వారి పని వేళలు ఎప్పటివరకు? రోజుకు ఎంత మేర కొలతతో పనులు చేస్తున్నారు? వంటి వివరాలపై ఆరా తీశారు. ఈ మేరకు అధికారులు స్పందిస్తూ.. 143 మంది ఈ కూలీ పనులు చేస్తున్నారన్నారు. ఎండాకాలం దృష్ట్యా వారి పని వేళలు ఉదయం 7 నుంచి 11 వరకు అని అన్నారు. రోజుకు రెండు మీటర్ ల వెడల్పు, ఒక మీటరు లోతు కొలతలతో పనులు చేస్తున్నారని వారు కలెక్టర్ కు వివరించారు. అలాగే ఉపాధి హామీ పనులకు సంబంధించిన కొలతల పుస్తకాన్ని, జాబ్ కార్డులను, మాస్టర్ రోల్ ను పర్యవేక్షించి, అన్ని రిజిస్టర్ లను స్పష్టంగా నిబంధనలకు అనుగుణంగా సక్రమంగా నిర్వహించాలని, పనుల పురోగతికి సంబంధిత వివరాలను ఎప్పటికప్పుడు నవీకరించాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా తాగునీరు, నీడ తదితర మౌలిక సదుపాయాల కల్పనపై సంతృప్తి వ్యక్తం చేశారు. వేసవి ప్రభావం



ఎక్కువగా ఉన్నందున వడదెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. శరీరం నిర్జలీకరణ (డీ హైడ్రేషన్) కు గురికాకుండా సరిపడా స్వచ్ఛమైన తాగునీరు, ఉత్తేజితులయ్యేందుకు గాను ఓఆర్ఎస్ నీటిని క్రమం తప్పకుండా తాగాలని, నిరంతరం అప్రమత్తంగా ఉండాలని కూలీలకు సూచించారు. అనంతరం కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్ లను కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట డీఆర్డీఏ వసంత, ఎంపిడిఓ శ్రీనివాస్, ఏపీఎంలు, ఉపాధి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# రాజీవ్ యువ వికాసం అవగాహన సదస్సు

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**



శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి, స్టాండింగ్ కమిటీ సభ్యుడు వి. జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో మంగవారం రోజు నల్లగండ్ల లోని తన నివాస కాంగ్రెస్ పార్టీ ఆఫీసు లో రాజీవ్ యువ వికాసం కార్యక్రమం గురించి పార్టీ శ్రేణులకు అవగాహన సదస్సును నిర్వహించారు. దీనికి సీనియర్ నాయకులు, కంటెస్టెడ్ కార్పొరేటర్స్, జిల్లా నాయకులు, డివిజన్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, మహిళ నాయకురాలు, యూత్ కాంగ్రెస్, మరియ ఎన్.ఎస్.యు.ఐ నాయకులందరు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్ర్యమంలో వి. జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ నాయకులని ఉద్దేశించి యువతకు స్వయం ఉపాధిని పెంచడానికి తెలంగాణ ముఖ్యమంత్రి 'రాజీవ్ యువ వికాసం' కార్యక్రమం ప్రారంభించారని, దీనిపై ప్రజలందరికీ అవగాహన కల్పించాలని నాయకులని సూచించారు. అలాగే నాయకులు అందరూ దీనిపై ప్రత్యేక దృష్టి సాధించి అర్హులు అందరినీ అప్లై చేసుకోవాల్సింది మరియు తెలియని వాళ్ళందరికీ తెలియచెప్పల్సింది గా కోరారు. ఈ అవగాహన సదస్సు కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ నుండి సీనియర్ నాయకులు మియాపూర్ డివిజన్ జనరల్ సెక్రటరీ దోర్నాల రవికుమార్ గౌడ్ , యూత్ కాంగ్రెస్ శేరిలింగంపల్లి జనరల్ సెక్రటరీ కడుకుంట్ల రాంబాబు , మియాపూర్ డివిజన్ జనరల్ సెక్రటరీ రాయి కోటి శ్రీకాంత్, కాంగ్రెస్ నాయకులు కె. నవీన్ కుమార్, చింతల సురేష్ యాదవ్ లు పాల్గొని విజయంతం చేశారు, కార్యక్రమాన్ని ఉద్దేశించి యూత్ కాంగ్రెస్ నాయకులు కడుకుంట్ల రాంబాబు మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం అప్లికేషన్ కొరకు కులం, ఆదాయం సర్టిఫికెట్ రేషన్ కార్డు, పాన్ కార్డు మరియు పాస్ పోర్ట్ సైజ్ ఫోటో తప్పనిసరి అని, ఆదాయం సర్టిఫికెట్ కొత్త ఆర్థిక సంవత్సరాది అయ్యి ఉండాలి అని సూచించారు.

# ప్రశంస పత్రం అందుకున్న సాంస్కృతిక సారధి శ్రీకాంత్



**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:-**

వాటర్ షెడ్ యాత్ర ప్రారంభోత్సవ కార్యక్రమంలో పెరుగుతున్న భూతాపాన్ని తగ్గించడం కొరకు భూగర్భ జలాల పెంపు కొరకు తీసుకోవలసిన జాగ్రత్తల పై అవగాహన కల్పించినందుకు గాను జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవిన్యూ) పి. రాంబాబు చేతుల మీదుగా తిరుమలగిరి మండల కేంద్రం గుండెపూరి గ్రామ వాసి సాంస్కృతిక సారధి సూర్యాపేట జిల్లా టీం లీడర్ పాలకుర్తి శ్రీకాంత్ ప్రశాంత పత్రం అందు కున్నారు. ఈ కార్యక్రమంలో డి ఆ ర్ డి ఏ పీడీ అప్పారావు. ఎంపిడిఓ గోపి. ఎంఇఓ. బాలు నాయక్. పంచాయతి రాజ్ డిపార్ట్మెంట్ అధికారులు ప్రజల పాల్గొన్నారు.

# గౌరవ మర్యాదలు పెంచే విధంగా నిజాయితీగా పనిచేయాలి

## వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్



**వరంగల్, అక్షిత బ్యూరో:**

పోలీసుల గౌరవ మర్యాదలు పెంపొందించే విధంగా నిజాయితీగా పోలీస్ అధికారులు పనిచేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ సూచించారు. వరంగల్ పోలీస్ కమిషనర్ మంగళవారం తొలిసారి అత్మకూర్ పోలీస్ స్టేషన్ సందర్శించారు. ఈ రోజు ఉదయం పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన పోలీస్ కమిషనర్ ముందుగా స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం స్టేషన్‌లో ఏర్పాటు సిసి కెమెరాల కంట్రోల్ రూంలోని సిసి కెమెరాల పనితీరు, స్టేషన్‌లోని వివిధ రికార్డు గదులను పోలీస్ కమిషనర్ పరిశీలించారు. అనంతరం స్టేషన్‌లోని పలు రికార్డులను తనిఖీ చేయడంతో పాటు, స్టేషన్ పనితీరుతో పాటు ,స్టేషన్ పరిధిలో ఏలాంటి నేరాలు జరుగుతాయి, ఎంత మంది రౌడీ షీటర్లు వున్నారు, రోజు ప్రమాదాల సంఖ్య, పోలీస్ స్టేషన్ పరిధి, స్టేషన్ సిబ్బంది మొదల్కైన వివరాలను ఇన్స్పెక్టర్ సంతోష్‌ను పోలీస్ కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీసుల పట్ల ప్రజలకు నమ్మకం కలిగించే విధంగా నిజాయితీ పనిచేయాలని, ఫిర్యాదులుపై వేగంగా స్పందించాలని, ముఖ్యంగా పోలీస్ స్టేషన్ పరిధిలో వరంగల్ భూపాలపట్నం ప్రధాన రోడ్డు మార్గం వుండటం ద్వారా ఈ మార్గంలో రోడ్డు ప్రమాదాల నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని, నేరాల నియంత్రణలో నిరంతరం అప్రమత్తంగా వుండాలని పోలీస్ కమిషనర్ సూచించారు. పోలీస్ కమిషనర్ వెంట ఈస్ట్‌జోన్ డిసిపి అంకిత్ కుమార్, ఏసిపి సతీష్‌బాబు పాల్గొన్నారు.

## కంఠాత్మకూర్‌లో పోలీస్ చెక్‌పోస్ట్‌ను సందర్శించిన సిపి


అక్రమ ఇసుక రవాణాను కట్టడి చేసేందుకు ఆత్మకూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కంఠాత్మకూర్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన పోలీస్ చెక్ పోస్టును వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ డిసిపి అంకిత్‌కుమార్‌తో కల్సి మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా చెక్‌పోస్టులో విధులు సిబ్బంది వివారాలను అడిగి తెలుసుకోవడంతో పాటు, రోజు మొత్తం మీద ఎన్ని వాహనాలు తనీఖీ చేస్తారు. అలాగే అనుమతులు వున్న ఇసుక వాహనాలను ఏవిధంగా తనీఖీలు నిర్వహిస్తారని చెక్‌పోస్ట్ సిబ్బంది పోలీస్ కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం చెక్‌పోస్టు సిబ్బంది తనీఖీ తీరును సిపి ఎదుట ప్రత్యక్షంగా ప్రదర్శించారు.

# ప్రధాని నరేంద్ర మోడీ ప్రసంగాన్ని వక్రికరించిన సోర్స్ సంసాద్ టీవీ యూట్యూబ్ ఛానల్ పైన చర్యలు తీసుకోవాలి

## ఇబ్రహీంపట్నం బిజెపి శాఖ



**ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి :**


భారతీయ జనతా పార్టీ

భారత ప్రధాని నరేంద్ర మోడీ పార్లమెంటులో ప్రసంగించిన మాటలను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా మార్ఫిడి చేసి వక్రీకరించిన సోర్స్ సంసాద్ టీవీ యూట్యూబ్ ఛానల్ పైన, అది నిర్వహిస్తున్న వ్యక్తుల పైన కఠిన చర్యలు తీసుకోవాలని అని వీర పట్నం పోలీస్ స్టేషన్ లో మంగళవారం రోజు సీఐకి ఇబ్రహీంపట్నం మండల బిజెపి అధ్యక్షులు గోదల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఫిర్యాదు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు దొండ రమణ రెడ్డి, మాజీ అధ్యక్షుడు శ్రీశైలము, సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి,రమేష్ చారీ,సత్యనారాయణ, విజయ్ కుమార్, శేఖర్, బాలశివుడు, గూ%శీ%టి రవి శ్రీనివాస్, మహేందర్, సురేష్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# నానక్ రామ్ గూడ 400 ఏండ్ల చరిత్ర గల కాళికామాత దేవాలయానికి హైడ్రాధికారులు నోటీసులు..

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**



హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా, ఆలయ భూములను అమ్ముకోవాలని వ్యవహరిస్తున్న ఈ రాష్ట్ర ప్రభుత్వానికి, హైడ్రాధికారులకు హెచ్చరికలు జారీ చేసినరాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ అన్నార రాష్ట్ర ప్రభుత్వం కన్ను గుడిసెల్లో నివసిస్తున్న పేద ప్రజల మీద అత్యంత భక్తిశ్రద్ధలతో కొలిచే దేవాలయ భూములపై పడి సొమ్ము చేసుకోవాలని ఈ ప్రభుత్వం భావిస్తుంది ఎట్టి పరిస్థితుల్లో అమ్మవారి పూజలకు వి ఘాతం కలగకుండా కాపాడుకుంటాం ఇచ్చిన నోటీసులను వెంటనే హైడ్రా అధికారులు వెనక్కి తీసుకోవాలి లేనియెడల పెద్ద ఎత్తున ఉద్యమిస్తాం అని హెచ్చరించారు. నానక్ రామ్ గూడ గ్రామ ప్రజలు ఎన్నో ఏళ్ల నుంచి భక్తిశ్రద్ధలతో కొలిచే కాళికామాత అమ్మవారి ఆస్తులకు ఈ రాష్ట్ర ప్రభుత్వం నోటీసులు ఇచ్చి హిందువుల మనోభావాలను, స్థానిక ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్ తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 400 వందల చరిత్ర ఉన్న ఆలయ భూమిని కొంతమంది ప్రైవేట్ వ్యక్తులకు అమ్ముకోవడానికి ఈ రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు విడ్డూరంగా ఉందని సుప్రీంకోర్టు, హైకోర్టు, పరిధిలో ఈ ఆలయ భూములకు హైడ్రాధికారులు అత్యుత్సాహంతో నోటిసులిచ్చి స్థానిక ప్రజలను, అమ్మవారి దర్శనానికి వెళుతున్న భక్తులను ఇబ్బంది పెడుతున్నారు అన్న విషయం తెలుసుకుని అమ్మవారిని ఈరోజు స్థానిక నాయకులతో దర్శించుకుని స్థానిలకు ధైర్యం కల్పిస్తూ, ఆలయాల జోలికొస్తే హైడ్రా అయినా, ప్రభుత్వం అయినా వదిలిపెట్టే ప్రసక్తి లేదని హెచ్చరిస్తూ ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు దర్శన్ సింగ్, కైలాస్ సింగ్, శివ సింగ్,కన్నయ్య లాల్, భారతీయ జనతా పార్టీ నాయకులు రాధాకృష్ణ యాదవ్,ఎల్లేష్ తిరుపతి, వరలక్ష్మి, కవిత, బాలాజీ, మహేందర్, సుమన్,శూలాల్,అరుణ్ మొదలగు వారు పాల్గొన్నారు.

www.aakshitha.com People's voice అక్షిత జాతీయ దినపత్రిక AKSHITHA NATIONAL DAILY

**సంపాదకీయం...**

# ఎమెన్‌పై దాడి, గాజాలో తిరిగి మారణకాండ

సామ్రాజ్యవాదులకు ప్రత్యేకించి ప్రపంచాన్ని తన చంకలో పెట్టుకోవాలని చూస్తున్న అమెరికన్లకు నిత్యం ఎక్కడో ఒక చోట ఉద్రిక్తతలు లేదా యుద్ధం ఉండాల్సిందే. అప్పుడే అక్కడి మిలిటరీ పరిశ్రమలు పని చేస్తాయి, బిలియన్ల కొద్దీ లాభాలు సంపాదించి పెడతాయి. ఒక వైపు ఉక్రెయిన్‌లో పోరు నివారిస్తా, పుతిన్‌తో మాట్లాడతా అంటున్న ట్రంప్ మరోవైపు మధ్య ప్రాచ్యంలోని ఎమెన్‌పై శనివారం నుంచి వైమానిక దాడులకు తెరతీశాడు. దీనికి కారణం ఏమిటి? ఎర్ర సముద్రంలో నౌకలపై జనవరి 19 తరువాత ఎమెన్ ఎలాంటి దాడులు జరపలేదు కదా ఇప్పుడెందుకు దానిపై యుద్ధానికి దిగారని ప్రశ్నిస్తే గతంలో వారు చేసిన దాడులతో మాకు ఎంతో నష్టం జరిగింది, ప్రాణాలకు ముప్పు తలెత్తిందని ట్రంప్ చెబుతున్నాడు. నిజానికి దుష్టాలోచనతోనే అమెరికా తెగించింది. గాజాలో కుదిరిన శాంతి ఒప్పందాన్ని ఉల్లంఘించిన ఇజ్రాయిల్ మరోసారి అక్కడి పౌరులను హత్య చేసేందుకు పూనుకుంది.




సోమవారం రాత్రి నుంచి ఆకస్మికంగా వైమానిక దాడులు జరిపి వందలాది మంది ప్రాణాలు తీసింది. ఎలాంటి ముందస్తు ప్రకటనలూ చేయలేదు. మానవతా పూర్వక సాయం చేస్తున్న ప్రాంతాలను కూడా వదలలేదు. ఇదే సమయంలో దానికి మద్దతుగా ఎమెన్‌పై అమెరికా దాడులు ప్రారంభించింది. ఈ రెండింటిని వేర్వేరుగా చూడలేము. ఉద్రిక్తతలను సడలించేందుకు చర్యలు తీసుకోవాల్సిన అగ్రరాజ్యం అమెరికా మధ్య ప్రాచ్యంలో మరోసారి అగ్నికి ఆజ్యం పోసింది. శనివారం నుంచి ఎర్ర సముద్ర తీరంలోని ఎమెన్‌పై వైమానిక దాడులకు పూనుకుంది. రాజధాని సనా నగరంతో సహా 30 ప్రాంతాల మీద దాడులు జరుగుతున్నట్లు పెంటగన్ వర్గాలు పేర్కొన్నాయి. దానికి ప్రతిగా ఆ ప్రాంతంలో తిష్ట వేసిన అమెరికా విమాన వాహక యుద్ధ నౌక, ఇతర మిలిటరీ నౌకలపై హౌతీ సాయుధులు దాడులు చేస్తున్నారు. అమెరికా దాడులకు తక్షణ కారణంగా చెబుతున్న సాకును చూస్తే దుష్టాలోచన కడుపులో పెట్టుకున్నట్లు కనిపిస్తోంది. గాజాపై ఇజ్రాయిల్ జరుపుతున్న మారణకాండకు విరామంగా శాంతి ఒప్పందం కుదిరింది. దాన్ని అడుగడుగునా ఉల్లంఘిస్తున్న ఇజ్రాయిల్‌ను పల్లెత్తు మాట అనని ట్రంప్ ఎమెన్‌పై దాడులకు ఆదేశించాడు. పది రోజులుగా గాజాలోని పాలస్తీనియన్లకు బయటి నుంచి వస్తున్న సాయాన్ని అందనీయకుండా ఇజ్రాయిల్ అడ్డుకుంటున్నది. అలాగే కొనసాగితే తాము అటువైపు వెళ్లే నౌకలపై దాడులకు దిగుతామని హౌతీలు ప్రకటించారు తప్ప కొత్తగా ఎలాంటి దాడి చేయలేదు. ఈ ప్రకటనను సాకుగా తీసుకొని తమ నౌకలకు ముప్పు తలెత్తిందని, స్వేచ్ఛగా నౌకాయానం జరగాలంటూ దాడులు జరుపుతున్నట్లు అమెరికా ప్రకటించింది. ఈ దాడుల్లో కొంత మంది నేతలను చంపివేసినట్లు అధ్యక్ష భవనం ఒక ప్రకటన చేసింది. మొత్తం 53 మంది మరణించారు. గాజా ప్రాంతంపై దాడులకు తెగబడి 2023 అక్టోబరులో మారణకాండకు పాల్పడిన ఇజ్రాయిల్ చర్యలను ఖండిస్తూ అప్పటి నుంచి ఇటీవలి శాంతి ఒప్పందం వరకు 136 యుద్ధ, వాణిజ్య నౌకలు ప్రత్యేకించి ఇజ్రాయిల్ వైపు ప్రయాణించే వాటిమీద హౌతీలు దాడులు జరిపారు. క్షిపణులు, డ్రోన్లతో జరిపిన దాడుల్లో రెండు నౌకలు మునిగిపోగా నలుగురు నావికులు మరణించారు. శాంతి ఒప్పందం అమల్లోకి వచ్చిన జనవరి 19 నుంచి ఎలాంటి దాడులు లేవు. గాజాలోని పౌరులకు అందచేస్తున్న సాయాన్ని అడ్డుకుంటున్న ఇజ్రాయిల్ నౌకల మీద దాడులు చేస్తామని గత బుధవారం నాడు హౌతీలు ప్రకటించగా ఆ సాకుతో శనివారం నుంచి అమెరికా దాడులకు తెగబడింది. "హౌతీల దాడుల కారణంగా అమెరికా, ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు బిలియన్ల డాలర్ల నష్టం జరిగింది. అమాయకుల ప్రాణాలకు ముప్పు తలెత్తింది" అని ట్రంప్ సామాజిక మాధ్యమంలో పోస్టు పెట్టాడు. గాజాను మొత్తంగా సర్వనాశనం చేసి వేలాది మంది పౌరులను ఊచకోత కోసి ఇజ్రాయిల్ కలిగించిన బాధ, వేదనలు ట్రంప్‌కు కనిపించలేదు. ప్రస్తుతం ఎర్ర సముద్రంలో యుఎస్ఎస్ హారీ ట్రూమన్ విమాన వాహక నౌక, మూడు నౌకాదళ డెస్ట్రాయర్లు, ఒక క్రూయిజర్‌ను అమెరికా మోహరించింది. ఇవిగాక యుఎస్ఎస్ జార్జియా అనే క్రూయిజ్ క్షిపణి జలాంతర్గామి కూడా ఆ ప్రాంతంలో సంచరిస్తున్నది. అమెరికా షిప్పింగ్, వైమానిక, నౌకాదళ ఆస్తుల రక్షణకు, స్వేచ్ఛగా నౌకా విహారం కోసం దాడులు చేసినట్లు ట్రంప్ చెప్పాడు. హౌతీల చర్యలకు పూర్తి బాధ్యత ఇరాన్‌దే అని ఆరోపించాడు. హౌతీల దాడులను ఇరాన్ చేసినట్లుగానే పరిగణిస్తామన్నాడు. నౌకలపై దాడులను ఆపేంతవరకు తమ దాడులు కొనసాగుతాయని చెప్పాడు. 2025 జనవరి 20న రెండవసారి పదవీ బాధ్యతలు స్వీకరించిన తరువాత మరొక దేశంపై ట్రంప్ జరిపిన తాలి దాడిగా చరిత్రలో నమోదైంది. 2015లో ఇరాన్‌తో కుదిరిన అణు ఒప్పందం నుంచి గతంలో ట్రంప్ నాయకత్వంలోని ప్రభుత్వం ఏకపక్షంగా ఉపసంహరించుకుంది. తాజాగా మరోసారి దాని గురించి చర్చించేందుకు ముందుకు రావాలని ఇరాన్‌కు లేఖ రాసినట్లు అమెరికా చెప్పింది. తాము సముఖంగానే ఉన్నామని అయితే ఒత్తిడి, బెదిరింపులతో చర్చలకు వచ్చేది లేదని, తమకు అందిన లేఖలో కొత్త విషయాలేమీ లేవని, దాని మీద తరువాత స్పందిస్తామని ఖమేనీ నాయకత్వం స్పష్టం చేసింది. ఒకవైపు సంప్రదింపుల ప్రకటనలు చేస్తూనే మరోవైపు రెచ్చగొట్టే విధంగా ట్రంప్ ఆచరణ ఉంది. తమతో ఒప్పందానికి రాకపోతే మరిన్ని ఆంక్షలు విధిస్తామని బెదిరించాడు. తమ విదేశాంగ విధానం ఎలా ఉండాలో ఆదేశించే అధికారం అమెరికాకు లేదని ఇరాన్ స్పష్టం చేసింది. తమపై దాడులకు దిగిన అమెరికా నౌకాదళంపై రెండుసార్లుగా పద్దెనిమిది క్షిపణులు, ఒక డ్రోన్‌తో దాడి చేసినట్లు ఎమెన్ హౌతీలు ప్రకటించారు. రెండు పక్షాలూ మిలిటరీ చర్యలను విరమించాలని ఐరాస కోరింది. అమెరికా దాడుల పర్యవసానాలను గల్ఫ్ దేశాలు పరిశీలిస్తున్నాయి, పరిమిత దాడులా లేక నిరవధికంగా సాగించేది స్పష్టం కాలేదు. తమ నౌకలపై దాడులను నిలిపివేసేంతవరకు తమ చర్యలు కొనసాగుతాయని అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్‌సేత్ అన్నాడు. అమెరికా 47 వైమానిక దాడులు జరిపింది. ప్రపంచ నౌకా రవాణా ఎర్ర సముద్రం ద్వారా పన్నెండు శాతం జరుగుతోందని, అమెరికా దాడులు ఆందోళన కలిగిస్తున్నాయని చర్చలు జరపాలని రష్యా కోరింది. చైనా కూడా అదే మాదిరి స్పందించింది. నాలుగో వంతు షియా, నాలుగింట మూడు వంతుల సున్నీ ముస్లిం తెగలతో కూడిన దేశం ఎమెన్. మిలిటరీ, నౌకా రవాణా రీత్యా కీలకమైన అరేబియా-ఎర్ర సముద్రాలను కలిపే ఏడెన్ గల్ఫ్‌లో ఉన్న ఆసియా దేశం. ఎదురుగా ఆఫ్రికాలోని జిబౌటీ ఉంది. సౌదీ అరేబియా, ఓమన్, ఎర్ర సముద్రం, అరేబియా సముద్రాలు సరిహద్దులుగా ఉన్నాయి. అరేబియా సముద్రంలో ప్రవేశించాలంటే ఎమెన్ దాటి రావాల్సిందే. ఈ కీలకమైన ప్రాంతాన్ని అదుపులోకి తెచ్చుకొనేందుకు అమెరికా దీర్ఘకాలంగా ప్రయత్నిస్తున్నది.

## ప్రజా సమస్యల పరిష్కారమే మా ప్రతిజ్ఞ

**-ఆరు గారంటీలు అమలు చేసే వరకు పోరాటం ఆగదు.**

**-మీడియా చిట్‌చాట్‌లో జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు**

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ప్రజా సంక్షేమాన్ని తన ప్రధాన లక్ష్యంగా చేసుకుని ముందుకు సాగుతుందని జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎంత దూరమైనా వెళ్లేందుకు తాము సిద్ధంగా ఉన్నామని పేర్కొంటూ ప్రభుత్వ విధానాలను ప్రజల సమక్షంలో లోతుగా విశ్లేషించారు. జిల్లా ప్రజలు అనేక సమస్యలతో సతమతమవుతున్నప్పటికీ పాలకులు వాటిని పట్టించుకోకుండా నిర్లక్ష్య ధోరణిని అవలంబిస్తున్నారని ఆరోపించారు. ప్రజలకు మేలు చేయడమే తమ ధ్యేయంగా భాజపా గడపగడపకు వెళ్లి వారి సమస్యలను వినిపిస్తుందని అన్నారు. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ప్రజలు అనేక సమస్యలతో బాధపడుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం వాటిపై సరైన చర్యలు తీసుకోవడంలో పూర్తిగా విఫలమైందని నెల్లూరి కోటేశ్వరరావు విమర్శించారు. ప్రతి ప్రభుత్వమూ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాల్సిన బాధ్యత వహించాలి. అవి అమలు కాకపోతే ప్రజా హక్కుల కోసం నిరంతరం పోరాడతాం అని స్పష్టం చేశారు. ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని భాజపా పార్టీ గడపగడపకు వెళ్లి సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేస్తుందని తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ఇప్పటికీ పూర్తిగా అమలు చేయలేదని భాజపా నేతలు విమర్శిస్తున్నారు. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా అనేక మంది రైతులు రుణమాఫీ కోసం ఎదురుచూస్తుండగా ప్రభుత్వం కేవలం కొంతమందికే ఆ మాఫీని వర్తింపజేసిందని తెలిపారు. మొత్తం మూడు లక్షల మందికి రుణమాఫీ కావాల్సి ఉండగా కేవలం రెండు లక్షల మందికే మాఫీ చేయడం రైతాంగాన్ని తీవ్రంగా నిరాశపరిచిందని పేర్కొన్నారు. ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడమే లక్ష్యంగా భాజపా పోరాటాన్ని కొనసాగిస్తుందని చెప్పారు. జిల్లాలో ప్రజా సమస్యలు పక్కనపెట్టి, ముగ్గురు మంత్రులు అభివృద్ధి పనులపై దృష్టి పెట్టకుండా, రాజకీయ కలహాలలో కాలక్షేపం చేస్తున్నారని నెల్లూరి కోటేశ్వరరావు విమర్శించారు. కాంగ్రెస్ – బీఆర్ఎస్ మధ్య పరస్పర ఆరోపణలు పెరిగిపోతున్నాయని, కానీ వీటి వల్ల ప్రజలకు ఎలాంటి మేలుకలుగలేదని స్పష్టం చేశారు. సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని, కానీ పాలకులు ప్రజా ప్రయోజనాలను పక్కన పెట్టారని ఆరోపించారు. ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు



భాజపా ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేసుకుంటుందని తెలిపారు. ఖమ్మం జిల్లాలో భాజపా ప్రజలతో మమేకమై, సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకునేలా ఒత్తిడి తేవాలని నిర్ణయించుకున్నట్లు వెల్లడించారు. పార్టీ అభివృద్ధి, ప్రజా సంక్షేమాన్ని సమాంతరంగా కొనసాగిస్తామని, భవిష్యత్తులో ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు ముమ్మరం చేస్తామని కోటేశ్వరరావు తెలిపారు.

## ఆశ వర్కర్లపై రాష్ట్ర ప్రభుత్వం వైఖరి నశించాలి

**- అక్రమ అరెస్టులను ఖండిస్తూ నల్ల జెండాతో నిరసన (సిఐటియు)**

**నాంపల్లి, అక్షిత న్యూస్:**

అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.18,000/-లు ఫిక్సిడ్ వేతనం నిర్ణయించాలి. పిఎఫ్, ఈఎస్ఐ. ఉద్యోగ భద్రత కల్పించాలి సిఐటియుఅసెంబ్లీ సమావేశాల్లో ఆశాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 18000/- ఫిక్స్ వెతనం నిర్ణయించాలని అర్హులైన వారికి సెకండ్ ఏఎన్ఎం లుగా ప్రమోషన్లు కల్పించాలని ఆశ వర్కర్స్ యూనియన్ (సిఐటియు)జిల్లా ఉపాధ్యక్షురాలు రామావత్ కవిత డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మంగళవారంనాంపల్లి మండల కేంద్రంలో తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ)ఆధ్వర్యంలో సోమవారం ఆశా వర్కర్ల చలో



హైదరాబాద్ కార్యక్రమం సందర్భంగా శాంతియుతంగా ధర్నకు వెలుతున్న ఆశా వర్కర్లను ముందస్తు అరెస్టు చేయడం హైదరాబాద్ కు వెళ్లిన ఆశ వర్కర్లపై మహిళలలు అని చూడకుండా ధర్నాకు పోకుండా అడ్డుకొని వారిపై పోలీసుల దాడిని ఖండిస్తూ నల్ల జెండాతో నిరసన తెలుపడం జరిగింది ఆశ వర్కర్ల రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు మొండి వైఖరిని విడనాడాలని ఫిక్స్ వేతనం నిర్ణయించాలని అన్నారు. సమస్యలు పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్తంగా దశలవారీగా పోరాటాలు నిర్వహించిన స్పందించలేదని వెంటనే ప్రభుత్వం స్పందించి సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఇస్తున్న పారితోషకాలను 18000 లకు పెంచి ఫిక్స్ వేతనం నిర్ణయించాలని, పారితోషం లేని అదనపు పనులు ఆశాలతో చేయించకూడదని, ఆశలకు పని భారం తగ్గించాలని పెండింగ్ లో ఉన్న కరోనా రిస్క్ అలవెన్స్ బకాయి డబ్బులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆశ వర్కర్స్ కు ప్రమాద బీమా పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని ప్రసూతి సెలవులు పైన సర్క్యులర్ ను వెంటనే జారీ చేయాలని హెల్త్ కార్డ్స్ ఇవ్వాలి ఆశాలకు జాబ్ చార్ట్ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో ఆశ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నాయకురాలు జిల్లా కమిటీ సభ్యులు కోరే లలిత సిర్ర మమత కవిత సునీత యాదమ్మ నీలిమ యశోద లక్ష్మమ్మ సైదమ్మ అరుణ పద్మ అండాలు విజయలక్ష్మి రజిత అంజమ్మ రేణుక శంకరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ, ఉపాధి కల్పనలో ప్రధానిగా మోదీ విఫలం

**దుబ్బాక, అక్షిత ప్రతినిధి:**

దనెలకొన్న నిరుద్యోగంపై, నియంతృత్వ ప్రభుత్వంపై నిరసిస్తూ జాతీయ యువజన కాంగ్రెస్ పిలుపు మేరకు దుబ్బాక నియోకవర్గం నుంచి యువజన కాంగ్రెస్ నాయకులు ఢిల్లీకి బయలుదేరి వెళ్లి "సంసద్ ఘోరావ్ పార్లమెంట్ ముట్టడి"కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సంధర్భంగా సిద్ధిపేట జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సిందం శశికాంత్ మాట్లాడుతూ నిరుద్యోగంపై, నియంతృత్వ ప్రభుత్వంపై వ్యతిరేకంగా యువజన కాంగ్రెస్ పక్షాన పోరాటం కొనసాగిస్తామన్నారు. ఉద్యోగ కల్పనలో భాజపా ప్రభుత్వం విఫలమైందని భవిష్యత్తులో నిరుద్యోగుల పక్షాన పోరాటం చేస్తామన్నారు. మోడీ నియంతృత్వ ధోరణిని వీడి ఉద్యోగ కల్పన కోసం కృషి చేయాలన్నారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని ప్రధాని మోదీ ప్రకటించింది డాంబికమేనని ఎద్దేవా చేశారు. విదేశీ పరిశ్రమలను రప్పించి యువతకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు కల్పించటంలో కేంద్రానికి విధానమే లేదన్నారు. మోదీ అసమర్థ నిర్ణయాలు, ఆర్థిక విధానాలతో కొత్త ఉద్యోగాలు రాలేదని, ఉన్న ఉపాధి అవకాశాలకూ ఆయన గండి కొట్టారని మండిపడ్డారు. ఒక వైపు ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయకుండా, మరోవైపు కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలను అందినకాడికి అమ్ముతూ లక్షల ఉద్యోగాలను రద్దు చేస్తున్నారని విమర్శించారు.



## అక్రమంగా ఇసుకను తరలిస్తున్న వాహనం పటివేత

**డిండి / అక్షిత ప్రతినిధి :**

నాగర్ కర్నూల్ జిల్లా ఉప్పునుంతల మండలం కాంసన్ పల్లి గ్రామం నుండి టీఎస్ జీరో సిక్స్ ఈ ఎఫ్ 2745 నెంబర్ గల వాహనం ఎలాంటి అనుమతులు లేకుండా మంగళవారం ఉదయం 6 గంటల సమయంలో డిండి పట్టణానికి అక్రమంగా ఇసుకను తరలిస్తుండడంతో ఆ వాహనాన్ని పట్టుకొని వాహనంపై వాహనం డ్రైవర్ గజ్జ కురుమూర్తి పై కేసు నమోదు చేయడం జరిగిందని డిండి ఎస్ఐ రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# ఆట



## ఫస్ట్? మ్యాచ్?లోనే అదరగొట్టిన విప్రాజ్

**అక్షిత ప్రతినిధి :**

లఖ్‌నవూ సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఉత్తర్‌ప్రదేశ్ కుర్రాడు విప్రాజ్ నిగమ్ ఆల్‌రౌండ్ ప్రతిభతో ఆకట్టుకున్నాడు. బౌలింగ్‌లో కీలకమైన మార్‌క్రమ్ వికెట్ తీయడం సహా బ్యాటింగ్‌లోనూ ధనాధన్ ఇన్నింగ్స్ ఆడాడు. దీంతో దిల్లీ క్యాపిటల్స్ ఒక వికెట్ తేడాతో విజయం సాధించింది. లఖ్?నవూతో ఆడిన మ్యాచ్ దిల్లీ క్యాపిటల్స్ ప్లేయర్ విప్రాజ్‌కు ఐపీఎల్ అరంగేట్రం మ్యాచ్. తొలి గేమ్?లోనే జట్టును ఆదుకొని విజయపథంలో నడిపించాడు. 210 లక్ష్య ఛేదనలో దిల్లీ ఓ దశలో 113 పరుగులకే 6 వికెట్లు చేజార్చుకుంది. ఈ దశలో 13 ఓవర్‌లో విప్రాజ్ బరిలోకి దిగి కేవలం 15 బంతుల్లోనే 39 పరుగులు బాది లఖ్‌నవూ బౌలర్లను టెన్షన్ పెట్టాడు. రవి బిష్ణోయ్ వంటి అంతర్జాతీయ స్థాయి స్పిన్నర్‌ను సునాయాసంగా ఎదుర్కొని, అతడి ఓవర్లలో బౌండరీలను బాదాడు. ఈ క్రమంలో అశుతోష్‌తో కలిసి కీలకమైన 55 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. యూపీకి చెందిన విప్రాజ్‌ను ఈసారి జరిగిన మెగా వేలంలో దిల్లీ జట్టు రూ.50 లక్షలకు కొనుగోలు చేసింది. ఈ యంగ్ ప్లేయర్ 2024 యూపీ టీ20 టోర్నీ సీజన్‌లో మెరుపులు మెరిపించి దిల్లీ ఫ్రాంచైజీని ఆకర్షించాడు. యూపీ ఫాల్కన్స్ తరఫున 12 మ్యాచ్‌లు ఆడి 20 వికెట్లు తీశాడు. ఇక దేశవాళీలో 2024-25 సీజన్‌లో తొలిసారి ఉత్తర్?ప్రదేశ్ జట్టు అన్ని ఫార్మాట్లకు ఎంపిక అయ్యాడు. మూడు ఫస్ట్‌క్లాస్ మ్యాచ్‌లు, ఐదు లిస్ట్-ఏ గేమ్‌లు, 8 టీ20లు ఆడాడు.బంగాల్?పై ఆడిన రంజీ మ్యాచ్‌లో నిగమ్ తొలి ఇన్నింగ్స్‌లో నాలుగు కీలక వికెట్లను తీశాడు. వీరిలో అంతర్జాతీయ ఆటగాడు వ్రిద్ధిమాన్ సాహా వికెట్ కూడా ఉంది. ఇక రెండో ఇన్నింగ్స్‌లో కూడా కీలకమైన రెండు వికెట్లు కూల్చాడు. మూడు రంజీ మ్యాచ్‌ల్లో 13 వికెట్లు తీశాడు. ఇక సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో ఏడు మ్యాచ్‌ల్లో 8 వికెట్లు పడగొట్టాడు. 2024 కర్నల్ సీకే నాయుడు ట్రోఫీ ఫైనల్‌లో రాణించి అండర్-23 జట్టులో చోటు సంపాదించాడు. 2004లో జన్మించిన విప్రాజ్ తొలుత అండర్-19 వరకు బ్యాటర్‌గానే ఉన్నాడు. ఆ తర్వాత అతడు క్రమంగా లెగ్‌స్పిన్ బౌలింగ్‌లో రాటుదేలాడని టీమ్‌ఇండియా స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ తెలిపాడు. బంతిపై చాలా కృషి చేసి మంచి టర్నింగ్ సాధించాడని వెల్లడించాడు.

# కెప్టెన్ రిషబ్ పంత్‌కు సంజీవ్ గోయెంకా చీవాట్లు!

## గోయెంకాపై నెటిజన్లు తీవ్రస్థాయిలో మండిపాటు

**అక్షిత ప్రతినిధి :**



లక్నో సూపర్ జెయింట్స్ యజమాని సంజీవ్ గోయెంకా మరోసారి వార్తల్లో నిలిచారు. గతేడాది ఎస్‌ఆర్‌హెచ్ చేతిలో దారుణ ఓటమి తరువాత కెప్టెన్ కేఎల్ రాహుల్‌పై కోప్పడిన సంజీవ్.. తాజాగా ఢిల్లీ చేతిలో లక్నో టీమ్ ఓడిపోవడంతో కొత్త కెప్టెన్ రిషబ్ పంత్‌కు చీవాట్లు పెట్టినట్లు తెలుస్తోంది. మ్యాచ్ ముగిసిన అనంతరం సంజీవ్-పంత్ మాట్లాడుతున్న వీడియోలు నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి. ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన ఢిల్లీ.. నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 209 పరుగులు చేసింది. నికోలస్ పూరన్ (75), మిచెల్ మార్ష్ (72) రాణించారు. 210 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ఢిల్లీ.. ఓ దశలో 66 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి ఓటమి వైపు పయనించింది. అశుతోష్ శర్మ (66 నాటౌట్), విప్రాజ్ నిగమ్ (39) సంచలన బ్యాటింగ్‌తో ఢిల్లీని గెలిపించారు. ముఖ్యంగా అశుతోష్ శర్మ చివరి వరకు క్రీజ్‌లో నిలబడి టీమ్‌ను విజయ తీరాలకు చేర్చాడు. ఇక ఈ మ్యాచ్‌లో రిషబ్ పంత్ ప్రదర్శన ఫ్యాన్స్‌ను తీవ్ర నిరాశకు గురిచేసింది. వేలంలో రూ.27 కోట్లకు దక్కించుకుంది లక్నో. అయితే తొలి మ్యాచ్‌లో ఆరు బంతులు ఆడిన పంత్.. ఒక పరుగు చేయకుండానే డకౌట్ అయ్యాడు. కెప్టెన్‌గా తీసుకున్న నిర్ణయాలు.. కీపింగ్‌లో చేసిన తప్పిదాలతో విజయం ఢిల్లీని వరించింది. చివరి ఓవర్‌లో ఢిల్లీ విజయానికి ఆరు బంతుల్లో ఆరు పరుగులు కావాల్సిన సమయంలో చేతిలో ఒక వికెట్ మాత్రమే ఉంది. స్ట్రైక్‌లో మోహిత్ శర్మ ఉండగా.. బంతిని స్పిన్నర్ షాబాజ్ అహ్మద్‌కు ఇచ్చాడు. తొలి బంతిని మోహిత్ శర్మ క్రీజ్ దాటి ముందుకు ఆడేందుకు ప్రయత్నించగా.. బాల్ మిస్ అయింది. అయితే పంత్ బంతిని అందుకుని స్టంపింగ్ చేయలేకపోయాడు. ఎల్బీ కోసం రివ్యూ కోరినా.. నాటౌట్‌గా తేలింది. తరువాత బంతికి మోహిత్ శర్మ సింగిల్ తీయగా.. మూడో బంతిని అశుతోష్ శర్మ సిక్సర్‌గా మలిచి ఢిల్లీకి అద్భుత విజయాన్ని అందించాడు. తొలి ఓవర్‌లోనే రెండు వికెట్లు పడగొట్టి ఢిల్లీని కష్టాల్లోకి నెట్టిన శార్దుల్ ఠాకూర్‌కు పంత్ రెండు ఓవర్లే ఇవ్వడం విమర్శలకు దారి తీస్తోంది. చివరి రెండు ఓవర్లలో 22 పరుగులు అవసరమైనప్పుడు కూడా శార్దుల్ ఠాకూర్‌ను తీసుకురాలేదు. అనుభవం లేని ప్రిన్స్ యాదవ్‌కు బంతి అప్పగించగా.. 16 పరుగులు సమర్పించుకున్నాడు. చివరి ఓవర్ అయినా శార్దుల్‌తో వేయించుకుండా.. స్పిన్నర్ షాబాజ్ అహ్మద్‌తో వేయించాడు. ఫస్ట్ బాల్‌కే స్టంపింగ్ రూపంలో గోల్డెన్ ఛాన్స్ మిస్ చేసి.. పరోక్షంగా తన పాత టీమ్ ఢిల్లీ విజయానికి కారణమయ్యాడు.మ్యాచ్ తర్వాత లక్నో యజమాని సంజీవ్ గోయెంకా, కెప్టెన్ పంత్, కోచ్ జస్టిన్ లాంగర్ ముగ్గురు కలిసి మాట్లాడుకున్నారు. గతేడాది మాజీ కెప్టెన్ కేఎల్ రాహుల్-సంజీవ్ గోయెంకా మధ్య జరిగిన సంభాషణను గుర్తు చేసింది. అయితే వాళ్లు ఏం మాట్లాడుకున్నారో తెలియదు గానీ.. నెట్టింట మీమ్స్ తెగ వైరల్ అవుతున్నాయి. 'నా రూ.27 కోట్లు నాకు ఇచ్చేయ్..' అంటూ మీమ్స్ క్రియేట్ చేశారు. సంజీవ్ గోయెంకాపై మరోసారి నెటిజన్లు తీవ్రస్థాయిలో ఫైర్ అవుతున్నారు.

## టీమ్ కూర్పుపై పంజాబ్ అయోమయం

### ఓపెనర్ల పై ఇంకా రాని స్పష్టత

ఐపీఎల్ 2025లో భాగంగా మంగళవారం మరో ఆసక్తికర పోరుకు రంగం సిద్ధమైంది. మాజీ చాంపియన్ గుజరాత్ టైటాన్స్, ఫైనలిస్టు పంజాబ్ కింగ్స్ మధ్య పోరు అహ్మదాబాద్ లోని నరేంద్ర మోడీ స్టేడియంలో జరుగుతుంది. ఈ మ్యాచ్ కు అన్ని రకాలుగా సిద్ధమయ్యామని పంజాబ్ సహాయక కోచ్ బ్రాడ్ హాడిన్ తెలిపాడు. అయితే జట్టులో ఓపెనర్లుగా ఎవరు వస్తారనే దానిపై ఇంకా స్పష్టత రాలేదని పేర్కొన్నాడు. అయితే టీమ్ కాంబినేషన్ ను బట్టి ఆస్ట్రేలియా బ్యాటర్లు మార్కస్ స్టొయినిస్, జోష్ ఇంగ్లిస్ ఓపెనర్లుగా దిగే అవకాశముంది. హాడిన్ కూడా ఇదే విషయాన్ని చెప్పుకొచ్చాడు. స్టొయినిస్, ఇంగ్లిస్ ఓపెనర్లుగా దిగేందుకు ఎక్కువ అవకాశాలున్నాయని పేర్కొన్నాడు. ఇక ఈ సారి తమ జట్టు మరింత పటిష్టంగా ఉందని, పరిస్థితులకు తగినట్లుగా ఆడే ఆటగాళ్లతో నిండిందని ఆత్మ విశ్వాసం వ్యక్తం చేశాడు. ఇక కొత్తగా వచ్చిన కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ పై ప్రశంసలు కురిపించాడు. జట్టులో విభిన్న ప్రాంతాలకు చెందిన ప్లేయర్లు ఉన్నప్పటికీ, వారందరినీ ఒకేతాటిపైకి శ్రేయస్ నడిపించాడని హాడిన్ ప్రశంసించాడు. ఇక ఆటగాళ్లంతా గుజరాత్ తో మ్యాచ్ కోసం ఎదురు చూస్తున్నారని తెలిపాడు. ఇక తమ సన్నాహక క్యాంపు బాగా నడిచిందని ఆటగాళ్లు, ఉత్సాహంగా పాల్గొన్నారని పేర్కొన్నాడు. ఇక ఈ మ్యాచ్ లో పంజాబ్ అండర్ డాగ్స్ గా బరిలోకి దిగుతోంది. జట్టులో కొంతమందే గుర్తింపు గల ప్లేయర్లున్నారు. ఓపెనర్లుగా ఇంగ్లీస్, స్టొయినిస్ తోపాటు ప్రభు సిమ్రాన్ సింగ్ కు ప్రయత్నించవచ్చు. మిడిలార్డర్లో శ్రేయస్, నేహాల్ వధేరా, మ్యాక్స్ వెల్, శశాంక్ సింగ్ లతో బలంగా ఉంది. బౌలర్లలో మార్కో యాన్సెన్, యజ్వేంద్ర చాహల్ లతో పటిష్టంగానే ఉంది.

# 10,100 కోట్ల జిడివి సామర్ధ్యంతో టోటల్ ఎన్విరాన్‌మెంట్‌లో ?

## 1,300 కోట్లు పెట్టుబడి పెట్టిన హెచ్.డి.ఎఫ్.సి. క్యాపిటల్

**ముంబై, అక్షిత ప్రతినిధి :**

హెచ్.డి.ఎఫ్.సి. గ్రూప్ వారి రియల్ ఎస్టేట్ ప్రైవేట్ ఈక్విటీ విభాగం అయిన హెచ్.డి.ఎఫ్.సి. క్యాపిటల్, బెంగళూరులో అధిక-నాణ్యత గృహాల అభివృద్ధి కోసం ?1,300 కోట్ల వేదికను ఏర్పాటు చేయడానికి దక్షిణ భారతదేశంలోని ప్రముఖ రియల్ ఎస్టేట్ డెవలపర్‌లలో ఒకటైన టోటల్ ఎన్విరాన్‌మెంట్‌తో భాగస్వామ్యం కుదుర్చుకుంది.ఈ వ్యూహాత్మక సహకారం టోటల్ ఎన్విరాన్‌మెంట్ అభివృద్ధి చేస్తున్న 16 మిలియన్ చదరపు అడుగుల నివాస ప్రాజెక్టులకు అదనంగా 6.5 మిలియన్ చదరపు అడుగుల కొత్త నివాస ప్రాజెక్టులను జోడిస్తుంది. కొత్త నివాస ప్రాజెక్టులకు కలిపి ?10,100 కోట్ల జి.డి.వి. ఉంటుంది, ఇది రాబోయే నాలుగు నుండి ఐదు సంవత్సరాలలో పంపిణీ చేయబడుతుంది. ఈ భాగస్వామ్యం నగర నివాసితులకు నాణ్యమైన జీవన ప్రదేశాలను అందించడం ద్వారా నగర హౌసింగ్ ల్యాండ్ స్కేప్ ను తీర్చిదిద్దే స్థిరమైన గ్రీన్‌ఫీల్డ్ నివాస ప్రాజెక్టులను అభివృద్ధి చేస్తుంది.ఈ లావాదేవీపై వ్యాఖ్యానిస్తూ, హెచ్.డి.ఎఫ్.సి. క్యాపిటల్ మేనేజింగ్ డైరెక్టర్ మరియు సి.ఇ.ఓ., శ్రీ విపుల్ రూంగ్టా మాట్లాడుతూ, "హెచ్.డి.ఎఫ్.సి. క్యాపిటల్ విశ్వసనీయ రియల్ ఎస్టేట్ డెవలపర్‌లతో మా భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడానికి కట్టుబడి ఉంది.

టోటల్ ఎన్విరాన్‌మెంట్‌తో మా సహకారం భారతదేశంలో మధ్య-ఆదాయ మరియు ఉన్నత-మధ్య-ఆదాయ గృహాలకు స్థిరమైన, అధిక-నాణ్యత గల గృహాల కోసం గణనీయమైన డిమాండ్‌ను పరిష్కరించడంలో సహాయపడుతుంది" అని అన్నారు.టోటల్ ఎన్విరాన్‌మెంట్ వ్యవస్థాపకుడు కమల్ సాగర్ ఈ సహకారంపై తన అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ, "హెచ్.డి.ఎఫ్.సి. క్యాపిటల్‌తో మా దీర్ఘకాలిక భాగస్వామ్యాన్ని నిర్మించుకోవడానికి మరియు మరింతగా బలోపేతం చేయడానికి మేము సంతోషిస్తున్నాము. ఈ పెట్టుబడి పెద్ద, శక్తివంతమైన నివాస సంఘాలకు నిధులు సమకూర్చడానికి మరియు అభివృద్ధి చేయడానికి దీర్ఘకాలిక మరియు సౌకర్యవంతమైన మూలధనాన్ని అందిస్తుంది మరియు వాటిని వేగంగా అందించడంలో సహాయపడటానికి మా కొనసాగుతున్న కొన్ని ప్రాజెక్టులలో పెట్టుబడిని కూడా కలిగి ఉంటుంది. సంరక్షణ మరియు చేతిపనుల ద్వారా మా ఉత్పత్తులు మరియు సేవలను నిరంతరం మెరుగుపరచాలనే మా లక్ష్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడానికి ఈ సహకారం సహాయపడుతుంది" అని అన్నారు. ఈ ప్లాట్‌ఫామ్, టోటల్ ఎన్విరాన్‌మెంట్‌లో హెచ్.డి.ఎఫ్.సి. క్యాపిటల్ చేసిన నాల్గవ పెట్టుబడిని సూచిస్తుంది, ఇది అగ్రశ్రేణి డెవలపర్‌లతో భాగస్వామ్యం చేసుకునే వారి వ్యూహాన్ని హైలైట్ చేస్తుంది. ఇప్పటికే ఉన్న మూడు పెట్టుబడులలో రెండు విజయవంతమైన నిష్క్రమణలకు దారితీశాయి, అన్ని వాటాదారులకు గణనీయమైన విలువను సృష్టించాయి.





www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# బిజినెస్..

## 700 తగ్గిన బంగారం ధర

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

రికార్డు స్థాయిలో దూసుకుపోయిన బంగారం ధరలు తిరోగమనబాట పట్టాయి. ఆభరణాల వర్తకులు, స్టాకిస్టులు అమ్మకాలకు మొగ్గుచూపడంతో దేశ రాజధాని న్యూఢిల్లీ బులియన్ మార్కెట్లో తులం బంగారం ధర రూ.700 దిగొచ్చింది. దీంతో 99.9 శాతం స్వచ్ఛత కలిగిన పదిగ్రాముల బంగారం ధర రూ.90,550కి తగ్గినట్లు ఆల్ ఇండియా సరఫా అసోసియేషన్ వెల్లడించింది. ఉక్రెయిన్-రష్యా దేశాల మధ్య జరుగుతున్న యుద్ధం ఎట్టకేలకు ముగింపు పలికే అవకాశాలుండటంతో ఇన్వెస్టర్లు తమ పెట్టుబడులను గోల్డ్ నుంచి ఈక్విటీల్లోకి మళ్లించడం వల్లనే ధరలు తగ్గుముఖం పట్టాయని బులియన్ వర్తకులు వెల్లడించారు. దీంతో ధరలు వరుసగా మూడు రోజు తగ్గాయి. మరోవైపు, వెండి ధరలు పెరిగాయి. పారిశ్రామిక వర్గాలు, నాణేల తయారీదారుల నుంచి కొనుగోళ్లు ఊపందుకోవడంతో కిలో వెండి రూ.200 అందుకొని రూ.1,00,500 పలికింది. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ గోల్డ్ ధర 3,028.90 డాలర్లు పలుకగా, వెండి 30 డాలర్లకు పైగా కొనసాగుతున్నది.



# దోమల బెడద పట్టించుకోని అధికారులు

**శానిటేషన్ ఉన్నట్టా! లేనట్టా!!**
**దుందిగల్ మున్సిపల్ అధికారుల తీరిది**
**గ్రామాలలో విపరీతంగా దోమలు ఫిర్యాదులు చేసిన పట్టించుకోని అధికారులు..**

**పురపాలక లో ఆరు గ్రామాలకు ఒక్కడే జవాన్.ఒక గల్లీకి పాకింగ్ చేసి ఫోటోలకు ఫోజులు ఇచ్చుచుడేనా..?**

**గ్రామంలో పూర్తిగా పాకింగ్ చేసేది లేదా అంటూ ప్రజలు నుండీ విమర్శలు వెలువ...**






**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

దుండిగల్ పురపాలక లో విపరీతంగా దోమలు బెడద గ్రామంలో విపరీతంగా దోమలు ఫిర్యాదులు చేసిన పట్టించుకోని అధికారులు శానిటేషన్ విభాగం ఉన్నట్టా లేనట్టా.తనదైన శైలిలో చక్రం తిప్పుతున్న జవాన్. దుండిగల్ పురపాలక పరిధిలో గ్రామాలలో విపరీతంగా దోమల బెడద నుండి కాపాడాలని.ప్రజలు ఇన్ని ఫిర్యాదులు పట్టించుకోవడంలేదని దోమ కాటుతో వచ్చే విష జ్వరాల ద్వారా మలేరియా టైఫాయిడ్ ఇలాంటి వ్యాధులతో హాస్పటల్లో పాలవుతున్న కూడా అధికారుల నిర్లక్ష్యమా..సిబ్బంది..వైఫల్యమా. అంటూ ప్రజలు. నుండి విమర్శలు వినిపిస్తున్నాయి పురపాలక లో ఆరు గ్రామాలు లో దుండిగల్ లో వార్డ్ కార్యాలయంలో పనిచేసే జవాన్ ఇతనికి అదనపు బాధ్యతలు కానీ ప్యాకింగ్ గ్రామంలో సరిగా చేయడం లేదు ఒక కాలనీలో ఒక గల్లీకి పాగి%శీ%గ్ చేసి ఫోటోలకు ఫోజులు ఇచ్చుదేనా పూర్తిగా కాలనీలో పాగి%శీ%గ్ చేయాలి.కదా.అంటూవిమర్శిస్తున్నారు.దోమల బారి నుండి తట్టుకోలేక పోతున్నామని. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే గ్రామాలలో పూర్తిగా పాగి%శీ%గ్ చేసేటట్టుగా అధికారులు నిర్ణయం తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు...

## ఏప్రిల్ 12న జరిగే వీర హనుమాన్ విజయ యాత్ర: జయప్రదం చేయండి...!



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో జనగామ జిల్లా కేంద్రంలో ఏప్రిల్ 12న నిర్వహించే వీర హనుమాన్ విజయ యాత్ర (హిందూ ఏక్తా యాత్ర) సన్నాహక సమావేశం... మంగళవారం రోజు స్థానిక వాసవి మాత దేవాలయం ధర్మశాలలో జరిగింది. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు మంచాల రవీంద్ర మాట్లాడుతూ హిందువుల సంగతితశక్తిని చూపెట్టడానికి ప్రతి గుండెలలో వీర హనుమాన్ విజయ యాత్రలో పాల్గొని హిందూ శక్తిని చాటి చెప్పాలి అని... ఇది ప్రతి హిందువు కార్యక్రమం అందరూ తమ శక్తి కొలది పాల్గొని యాత్రను విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి మోహన్ కృష్ణ, భార్గవ , రంగ నరసింహ రావు, శ్రీశైలం, బాల నారాయణ, రామకృష్ణ, చంద్రశేఖర్ పజ్జూరి లక్ష్మీ నరసయ్య, లక్ష్మణ్, సోమిరెడ్డి, శివరామకృష్ణ, నరేందర్, మధు, రాజు, అభిషేక్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న నిరంజన్ రెడ్డి, అభిషేక్ రెడ్డి





**ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి :**

ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కప్పపాడు గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న టిపిసిసి సభ్యులు, ఆదిభట్ల మున్సిపాలిటీ తాజా మాజీ చైర్మన్ లిమర్రి నిరంజన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి. వారిని ఆలయ కమిటీ ఘనంగా ఆహ్వానించి సన్మానించారు, అనంతరం మర్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ కళ్యాణ మహోత్సవంలో పాల్గొని తనకు రాజకీయంగా ఎంపీటీసీ ( ఎంపీపీ ) గా ప్రజలకు సేవ చేసేందుకు తోడ్పాటునందించిన కప్పపాడు గ్రామ ప్రజలందరికీ వెంకటేశ్వర స్వామి చల్లని దీవెనలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, పాడిపంటలతో, అష్టైశ్వర్యాలతో, సుభిక్షంగా ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గుర్నాథ్ రెడ్డి, వైస్ చైర్మన్ కర్ణాకర్, మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ రాజేందర్రెడ్డి, వైస్ చైర్మన్ సతీష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, స్థానిక వివిధ పార్టీల నాయకులు, బంధుమిత్రులు, గ్రామ ప్రజలు కళ్యాణ మహోత్సవంలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

## తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో - కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం

**- బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాఎంగంగిడి మనోహర్ రెడ్డి**

**నాంపల్లి, అక్షిత న్యూస్:**

నాంపల్లి మండల కేంద్రంలో స్థానిక నక్క సునంద ఫంక్షన్ హాల్ లో మంగళవారం బిజెపి మండల అధ్యక్షులు దాచేపల్లి నరసింహా అధ్యక్షతన మండల విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు నియోజక వర్గ ఇన్చార్జి డాఎం గంగిడి మనోహర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలు గడుస్తున్న ఇచ్చిన హామీలను పూర్తి స్థాయిలో ఏ ఒక్కటి హామీ కూడా అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని ఘాటుగా విమర్శించారు. మహిళలకు ఒక ఆర్టీసీ బస్సు తప్ప మిగిలిన ఫలితాలు ఏ ఒక్కటి కూడా పూర్తి కాలేదు. ప్రధానంగా చేయూత పథకం మహాలక్ష్మి కళ్యాణ లక్ష్మీ గృహలక్ష్మి రైతు భరోసా మొదలగు హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని ఎద్దేవా వేశారు. ఇచ్చిన హామీలను నేరవేర్చనందుకు బిజెపి నాయకులు క్షేత్ర స్థాయిలో అర్హులైన లబ్ధిదారుల నుండి అర్జీలను స్వీకరించి తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలానికి ఒక చిన్న గ్రామపంచాయతీని యూనిట్ గా తీసుకొని రైతు భరోసా వేసి ప్రభుత్వం చేతులు దులుపుకుందని ఎద్దేవా వేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజలకి జవాబుదారుతనంగా పని చేయాలని సూచించారు. ప్రతి దానికి ఢీల్లి ప్రయాణంతో సమయం వృధా తప్ప ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన హామీలు చేయకుండా గ్రామాలలో పర్యటిస్తే భాజపా నాయకులు ఎంపీ, ఎమ్మెల్యే లైన సరే ఎక్కడిక్కడ ప్రతిఘటించాలని పార్టీ కార్యకర్తలకు పిలుపనిచ్చారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షం, జాయింట్ కన్వీనర్ కాసాల జనార్ధన్ రెడ్డి, చిరుమామిల్ల గిరిబాబు, మంటీపల్లి శ్రీశైలం, పానగంటిమహేశ్, బీజేవైఎం మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్, భాస్కర్ నాయక్,కాంతరెడ్డి, హరి సేటు, పంగ ఈశ్వర్, లక్ష్మయ్య, చందర్, శ్రీశైలం నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి



**నడిగూడెం, అక్షిత న్యూస్:**

మండలంలోని స్థానిక మోడల్ స్కూల్, కరివిరాల నందు "సైబర్ నేరాలు" పై అవగాహన సదస్సు జరిగింది. దీనికి పోలీస్ డిపార్ట్ మెంటు తరపున ఎస్సై అజయ్ కుమార్ , ఏఎస్ఐ మల్సూర్ , పోలీసు సిబ్బంది, ప్రిన్సిపల్ సాయి ఈశ్వరి ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. సదస్సుని ప్రారంభించిన ఎస్సై మాట్లాడుతూ.. నేటి సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాలపై విస్తృతమైన అవగాహన కల్పించారు. విద్యార్థులకు అత్యవసర ఫోన్ నంబర్లు గురించి వివరించారు. ఆడపిల్లలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్, ఫోక్సో చట్టం గురించి విపులంగా వివరించారు.

## దుండిగల్ లో రంజాన్ కానుకలు పంపిణి...

**మేడ్చల్, అక్షిత బ్యూరో :**



అన్ని వర్గాల ప్రజలకు ఎల్ల వేలాలి అండగా ఉంటామని దుండిగల్ మాజీ సర్పంచ్,మాజీ కౌన్సిలర్ జక్కుల కృష్ణా యాదవ్ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపల్ పరిధిలో ని దుండిగల్ లో 5 మజీద్ లకు ఎమ్మెల్యే వివేక్ నెత్రుత్వం లో మంగళవారం ఇమామ్ లు, మొజం ల కు కానుకలా పంపిన చేపట్టారు. మాజీ సర్పంచ్ జక్కుల కృష్ణా యాదవ్ చేతుల మీదుగా పంపిని చేసారు.ఈ కార్యక్రమం లో స్థానిక మైనార్టీ నాయకులు, ముజేబ్,మాసూద్, అక్రమ్, మొహ్సిన్, అయూబ్, మల్లి పెద్ది హన్మంత్, తదితరులు పాల్గొన్నారు...

## జాతీయ రహదారిపై వాటర్ ట్యాంకర్ ను ఢీ కొట్టిన కారు

### ప్రమాదంలో ఇద్దరు మృతి

**అక్షిత న్యూస్ అనంతగిరి**

సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలం బొజ్జగూడెం తండా సమీపంలోని ఖమ్మం –కోదాడ నేషనల్ హైవే జాతీయ రహదారి పై %ాజూ29్గా%5697 ఇన్నోవా కారు అదుపుతప్పి డివైడర్ ను డీ కొట్టి రోడ్డు వెంట చెట్లకు నీళ్లు పోస్తున్న వాటర్ ట్యాంకర్ లారీని వెనక నుండి డి కొట్టడంతో ప్రమాదంలో కారు పూర్తిగా నుజ్జునుజ్జయింది. కారులో నలుగురు ప్రయాణిస్తుండగా ప్రమాద స్థలంలో ఇద్దరు మృతి చెందారు. మరో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి . క్షతగాత్రులను, మృతదేహాలను హుటాహుటిన 108 ద్వారా కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు . స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మేళ్లచెరువు మండలం వేపల సింగారం గ్రామానికి చెందిన సోమ కృష్ణారెడ్డి, అమ్మిరెడ్డి పద్మ , ఉపేందర్ రెడ్డి , బ్రహ్మారెడ్డి నలుగురు ఖమ్మం శుభకార్యానికి వెళ్లి వారి స్వగృహానికి తిరిగి వస్తుండగా ప్రమాదం జరిగిందని తెలియజేశారు



## రాముడు నడయాడిన భద్రాద్రి కి కొత్త శోభ

**-దక్షిణ అయోధ్య భద్రాద్రి అభివృద్ధికి అడుగులు**
**-టెంపుల్ సిటీగా భద్రాద్రి రామాలయం**
**-భూ సేకరణకు కాంగ్రెస్ సర్కారు గ్రీన్ సిగ్నల్**
**-మంత్రి తుమ్మల ప్రత్యేక చొరవతో సీఎం అంగీకారం**
**-భూసేకరణకు 34 కోట్లు విడుదల చేసిన ప్రభుత్వం**
**-సీఎం రేవంత్ కు మంత్రి తుమ్మల కృతజ్ఞతలు**

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాద్రి రామయ్య ఆలయం నూతన శోభ సంతరించుకోనుంది. శ్రీరామనవమి సీతారామ కళ్యాణం నేపథ్యంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చొరవతో కాంగ్రెస్ సర్కారు కీలక నిర్ణయం తీసుకుంది. భద్రాద్రి రామయ్య ఆలయ అభివృద్ధికి పూనుకుంది. భద్రాద్రి రామయ్య అభివృద్ధి పనులకు ఆటంకంగా ఉన్న భూ సేకరణకు కాంగ్రెస్ సర్కారు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. భద్రాద్రి ఆలయ భూ సేకరణ సమస్యను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్యమంత్రి కి దృష్టికి తీసుకు వెళ్లగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యుద్ధ ప్రాతిపదికన భూసేకరణ చేపట్టేలా చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావును ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రూ 34 కోట్లు నిధులను విరుదల చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో రామ నవమి కి దక్షిణ అయోధ్య టెంపుల్ సిటీకి అడుగులు పడనున్నాయి.

**అడిగిందే తడవుగా**

ఆదివారం రోజున ఆలయ ఈఓ పండితులు ముఖ్య మంత్రి ని కలిసి భద్రాచల సీతారామచంద్రస్వామి శ్రీరామనవమి వేడుకలకు ఆహ్వానం అందించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల గతంలో భద్రాద్రి ఆలయ అభివృద్ధికి రూపొందించిన మాస్టర్ ప్లాన్ ను సీఎంకు వివరించారు. అభివృద్ధి పనులకు భూసేకరణ అడ్డంకిగా మారిందని తుమ్మల సీఎంకు వివరించారు. భూసేకరణ పనులు పూర్తి చేస్తే భద్రాద్రి ఆలయ అభివృద్ధికి ఎలాంటి ఆటంకం ఉండదని భద్రాద్రి ఆలయం భక్తులతో మరింత శోభిల్లుతోందని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. మంత్రి తుమ్మల చొరవతో సీఎం రేవంత్ రెడ్డి భూసేకరణకు కావలసిన నిధులను మరుసటి రోజు విడుదల చేసి ఆలయ అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. భద్రాద్రి ఆలయ అభివృద్ధికి నిధులు విడుదల చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

**నవ భద్రాద్రి...**



భారతదేశానికి తలమానికంగా దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాద్రి అభివృద్ధికి అడుగులు పడుతున్నాయి. అనేక ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న భూసేకరణ సమస్యకు ఎట్టకేలకు మంత్రి తుమ్మల పరిష్కారం చూపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో నవ భద్రాద్రి దిశగా తుమ్మల కృషి చేస్తున్నారు. భూ సేకరణ తరువాయి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నారు. దక్షిణ అయోధ్యగా భద్రాద్రి ఆలయ కీర్తి ధ్వనించేలా అభివృద్ధి చేయనున్నారు.

**నమూనాలు సిద్ధం...**



శ్రీరామచంద్రుడి ఆలయ అభివృద్ధికి శరవేగంగా అడుగులు పడుతున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పర్యవేక్షణలో భద్రాద్రి ఆలయం నూతన శోభ సంతరించుకొనుంది. ఆగమ పండితులు రూపొందించిన నమూనాలు మరియు సూచనల ప్రకారం అభివృద్ధి పనులను ప్రారంభించాలి అని మంత్రి తుమ్మల అధికారులను ఆదేశించారు. శరవేగంగా భూసేకరణ పనులు పూర్తిచేయాలని సూచించారు. యుద్ధ ప్రాతిపదికన షాపులు, ఇల్లు షిఫ్టింగ్ చేసేలా ఆదేశాలు జారీ చేశారు. శ్రీరామనవమి వేడుకలు అనంతరం నమూనాల ప్రకారం అత్యద్భుతంగా భద్రాద్రి ఆలయ పునర్నిర్మాణానికి అడుగులు పడనున్నాయి. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా భద్రాద్రి ఆలయ పునర్నిర్మాణానికి శ్రీకారం చుట్టనున్నారు. దీనితో రాష్ట్ర ప్రజల కల సాకారం కానుంది.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA



# నవ్వించడమే లక్ష్యంగా తీసిన చిత్రం

మ్యాడ్ విజయానికి కారణం వినోదం. అదే మా బలం. దానిని దృష్టిలో పెట్టు కొని పూర్తి వినోద భరిత చిత్రంగా 'మ్యాడ్ స్క్వేర్'ను తెరకెక్కించాం. అలాగే ఈ సినిమాలో కామెడీ పూర్తిగా కొత్తగా ఉంటుంది' అని అంటున్నారు కథానాయకులు నార్నె నితిన్, సంగీత్ శోభన్, రామ్ నితిన్. ఈ ముగ్గురు నటించిన చిత్రం 'మ్యాడ్ స్క్వేర్'. బ్లాక్‌బస్టర్ చిత్రం 'మ్యాడ్'కి ఇది సీక్వెల్. కళ్యాణ్ శంకర్ దర్శకుడు. శ్రీకర స్టూడియోస్‌తో కలిసి సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై హారిక సూర్యదేవర, సాయి సౌజన్య నిర్మించారు. సూర్యదేవర నాగవంశీ సమర్పకులు.





# భిన్న కాంబినేషన్‌లో నయా సినిమా షురూ..

హీరో వరుణ్ తేజ్, దర్శకుడు మేర్లపాక గాంధీ కాంబినేషన్ ఇండో-కొరియన్ హర్రర్ - కామెడీతో సర్‌ప్రైజ్ చేయబోతున్నారు. వరుణ్ తేజ్ పుట్టినరోజున అనౌన్స్ చేసిన ఈ చిత్రం ఇప్పటికే హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. ఎగ్జైటింగ్ పోస్టర్ చాలా క్యురియాసిటీని పెంచింది. థ్రిల్లింగ్, హిలేరియస్ సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ఇస్తుందని హామీ ఇచ్చింది. యువి క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్టైన్మెంట్ నిర్మాణంలో తమన్ సంగీతం అందించనున్న ఈ చిత్రం వరుణ్ తేజ్ కెరీర్‌లో ఒక ల్యాండ్‌మార్క్ ప్రాజెక్ట్‌గా కాబోతోంది. సోమవారం హైదరాబాద్‌లో జరిగిన పూజా కార్యక్రమంతో ఈ సినిమా ఘనంగా ప్రారంభమైంది. పూజా కార్యక్రమంలో హీరోయిన్ రితిక నాయక్‌తో పాటు టీం సభ్యులు పాల్గొన్నారు. అలాగే ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ కూడా సోమవారం నుంచే హైదరాబాద్‌లో స్టార్ట్ కానుంది.

# అందమైన ప్రేమకథ

'పొలిమేర' చిత్ర విజయంతో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు దర్శకుడు డా.అనిల్ విశ్వనాథ్. ఆయన దర్శకత్వం వహించిన సినిమా '280జ'. ఏప్రిల్ 4న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. నవీన్ చంద్ర హీరోగా నటించగా, షాలినీ వడ్నికట్టి హీరోయిన్‌గా కనిపించనుంది. వీరాంజనేయ ప్రొడక్షన్స్ బ్యానర్ పై ప్రొడ్యూసర్ సాయి అభిషేక్ నిర్మించారు. సోమవారం ఈ చిత్ర ట్రైలర్ రిలీజ్ ఈవెంట్‌ని మేకర్స్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్మాత సాయి అభిషేక్ మాట్లాడుతూ, 'మా సినిమాను ఓటీటీ కంటే బిగ్ స్క్రీన్ మీదకు తీసుకురావాలనే పట్టుదలగా ఉన్నాం. నా కో ప్రొడ్యూసర్స్ కూడా సపోర్ట్ చేశారు. మేమంతా వెయిట్ చేసి ఎట్టకేలకు థియేట్రికల్ రిలీజ్‌కు తీసుకొస్తున్నాం. సినిమాను థియేటర్స్‌లో చూసిన ఫీల్ వేరుగా ఉంటుంది. ఈ సినిమా మీ అందరికీ నచ్చి, మా ఎఫర్ట్స్‌కు మంచి రిజల్ట్స్ ఇస్తుందని ఆశిస్తున్నాం' అని తెలిపారు. 'దర్శకుడిగా నేను చేసిన తొలి సినిమా ఇది. ఇదొక బ్యూటీఫుల్ లవ్ స్టోరీ. థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ ఉంటాయి. హీరో హీరోయిన్స్ జంట మధ్య అనుకోని ఓ సమస్య వస్తే, దానిని వారు ఎలా ఫేస్ చేశారు అనేది ఆసక్తికరంగా ఉంటుంది.





# 'ఓ భామ అయ్యో రామ'

తాజాగా నటిస్తున్న రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్ 'ఓ భామ అయ్యో రామ'. మలయాళ కథానాయిక మాళవిక మనోజ్ ఈ చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అవుతున్నారు. రామ్ గోదాల దర్శకుడు. వీ ఆర్ట్స్ పతాకంపై హరీష్ నల్ల ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా ఈ చిత్రాన్ని విడుదల చేయనుంది. వేసవిలో ఎంటర్‌టైన్‌చేయనున్న ఈ చిత్ర టీజర్‌ను సోమవారం మేకర్స్ విడుదల చేశారు మేకర్స్. ఈ సందర్భంగా నిర్మాత హరీష్ మాట్లాడుతూ, 'పూర్తి ఎంటర్‌టైనింగ్ గా రాబోతున్న ఈ రొమాంటిక్ ఎంటర్‌టైనర్ మీ హృదయాలను దోచు కుంటుంది. నిర్మాతగా ఓ మంచి సినిమాను ఇవ్వబోతున్నాం అనే నమ్మకం ఉంది' అని అన్నారు. 'తెలుగులో ఓ మంచి సినిమాతో అడుగుపెడుతున్నందుకు ఆనందంగా ఉంది' అని హీరోయిన్ మాళవిక చెప్పారు. దర్శకుడా రామ్ గోదాల మాట్లాడుతూ, 'మణికందన్ తన ఫోటోగ్రఫీతో ఈ సినిమాను చాలా కలర్‌ఫుల్‌గా మలిచాడు. రథన్ ఈ లవ్‌స్టోరీకి చాలా మంచి సంగీతాన్ని అందించాడు.

# ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలి



**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

మండలంలోని ఎస్సీ కాలనీలో ఏండ్ల తరబడి నుంచి ఉన్న బాట మధ్యలో గోడని నిర్మించి ఇబ్బందులకు గురి చేస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకోని తమకు తగిన న్యాయం చేయాలని బాధితులు ఎమ్మార్పీఎస్ మండల నాయకులు గురుకు శివ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ జి. వీరారెడ్డికి వినతిపత్రం అందజేశారు. వినతి పత్రం అందించిన వారిలో గాదె సురేష్, గాదె నరసింహ, గట్టు రాములు, గాదె యాదయ్య తదితరులు ఉన్నారు.

# వసతి గృహాన్ని తనిఖీ చేసిన జడ్పి సిఇఓ



**మిర్యాలగూడ, మార్చి 25 అక్షిత ప్రతినిధి**

:మిర్యాలగూడ పట్టణంలోని సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహాన్ని సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్, జడ్పి సిఇఓ ఎన్. ప్రేంకరణ్ రెడ్డి మంగళవారం సాయంత్రం తనిఖీ చేశారు. వసతి గృహంలో విద్యార్థినలను మెనూ ప్రకారం వడ్డీస్తున్నారా లేదా అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినిలతో మాట్లాడుతూ ఎనిమిదో తరగతి విద్యార్థులు ఎన్ఎంఎంఎస్ స్కాలర్షిప్ కోసం అర్హత పరీక్ష రాయాలని దీంతో నాలుగేళ్ల పాటు సంవత్సరానికి 48,000 రూపాయలు వస్తుంటాయని, సద్వినియోగం చేసుకోవాలనికోరారు. ఇప్పటి వరకు జిల్లాలో 3000 మంది లబ్ది పొందారని తెలిపారు. విద్యార్థినిలు మంచిగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు. జిల్లాలో ని సంక్షేమ వసతి గృహాల విద్యార్థులు పదో తరగతి వంద శాతం ఉత్తీర్ణత 10/10 జిపిఎ సాధిస్తారన్నారు. ఆయన వెంట ఎఎస్డబ్లుఓ వెంకటకృష్ణ, హెచ్డబ్లుఓలు సావిత్ర, జానిమియా లున్నారు.

# పురపాలక లో ఆస్తి పన్ను సకాలంలో చెల్లించాలి...



**మేడ్చల్, అక్షిత బ్యూరో :**



దుండిగల్ పురపాలక లో ఆస్తిపన్ను సకాలంలో చెల్లించాలని మున్సిపల్ అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్ నాయక్ మంగళవారంఆస్తిపన్ను వసూల్లో భాగంగా పురపాలక పరిధిలోని అన్ని వార్డులలో ఆస్తిపన్ను వసూలు పనితీరును పరిశీలించి ముఖ్యంగా పెండింగ్ బకాయిలు ఉన్న వారి వద్దకు వెళ్లి, ఆస్తిపన్ను చెల్లించాలని సూచించినారు, అలా చెల్లించలేని ఎడల మున్సిపల్ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు అదేవిధంగా అన్ అసెస్మెంట్ అండర్ అసెస్మెంట్ ప్రాపర్టీలు ఏమన్నా ఉంటే వెంటనే గుర్తించి ఆస్తిపను విధించాలని సూచించారు, గృహ యజమానుదారులందరూ ఆస్తి పన్ను చెల్లించి మున్సిపల్ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు, అదేవిధంగా వ్యాపార సముదాయాలు అనగా కిరాణా షాపులు, హెూటల్స్, రెస్టారెంట్లు లకు ట్రేడ్ లైసెన్స్ తప్పనిసరిగా తీసుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో, మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్ నాయక్, రెవిన్యూ ఆఫీసర్ జి ప్రభాకర్, మేనేజర్ బి లక్ష్మయ్య, వార్డ్ ఆఫీసర్స్, బిల్ కలెక్టర్లు పాల్గొన్నారు..

# దావతే ఇఫ్తార్ కు సన్నద్ధమవ్వాలి

## సబ్ కలెక్టర్ అమిత్

**మిర్యాలగూడ, మార్చి 25 అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గంలో ప్రభుత్వ దావతే ఇఫ్తార్ సమర్ధవంతంగా నిర్వహించాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్ కోరారు. మంగళవారం సాయంత్రం స్థానిక సబ్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జరిగిన అఖిల పక్షం, ముస్లిం నేతల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇఫ్తార్ జరిగే ప్రదేశం, తేదీ ముస్లిం నేతలు నిర్ణయించి తెలియజేయాలని కోరారు. మిర్యాలగూడ మండలం, పట్టణానికి రెండు లక్షలు, వేములపల్లి, మాడ్గులపల్లి, దామరచర్ల, అడవిదేవులపల్లి మండలాలకు రూ. 50000 చొప్పున ఇఫ్తార్ కు మంజూరయ్యాయని తెలిపారు. సమావేశంలో డిఎఓ శ్రీనివాస్ శర్మ, తహసీల్దార్లు ఎన్. హరిబాబు, సురేష్, జవహర్, పుష్పలత, సీఐ సోమనర్సయ్య, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, ఎంసిపిఐయు నాయకులు వస్ కుల మట్టయ్య, మాజీ కౌన్సిలర్లు ఎండి. జానీ, మొయిజ్, ఇలియాస్ లు పాల్గొన్నారు.



# లౌకికత్వానికి ప్రతీక ఇఫ్తార్ విందు





## టియూడబ్ల్యూజే అధ్యక్షులు విరాహత్ అలీ

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

మతసామరస్యానికి, లౌకికత్వానికి ఇఫ్తార్ విందులు ప్రతీకగా నిలుస్తాయని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ అన్నారు.సోమవారం రాత్రి మాదాపూర్ లో సంపంగి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ నిర్వహించిన ఇఫ్తార్ విందు మరియు నిరుపేద ముస్లిం విద్యార్థులకు స్కాలర్షిప్ ల పంపిణి కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. గంగా జమున తాహేజిబ్ కు వేదిక అయిన తెలంగాణ రాష్ట్రంలో మత సామరస్యం వర్ధిల్లేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. సంపంగి సంస్థ కార్యకలాపాలు మారు మూల గ్రామంలో ప్రారంభమై, అనతికాలంలోనే తొమ్మిది దేశాలకు విస్తరించడం ప్రశంసనీయమన్నారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా దాదాపు 1500 కుటుంబాలకు ఉపాధి కల్పించడమే కాకుండా ఎందరో నిరుపేద కుటుంబాలకు ఆర్థిక చేయూత అందిస్తున్న కంపెనీ యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. ఇంకా ఈ కార్యక్రమంలో కంపెనీ మెనేజింగ్ డైరెక్టర్ రమేష్, సీయిఓ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలుకు రైస్ మిల్లర్ల సహకారం అవసరం

## కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**





రబీ ధాన్యం కొనుగోలుకు రైస్ మిల్లర్లు సంపూర్ణ సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో రబీ ధాన్యం కొనుగోలు పై రైస్ మిల్లర్లు, పౌరసరఫరాలు, వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. రైస్ మిల్లర్ల సమస్యను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడు సానుకూలతతో ఉంటుందని, ముఖ్యంగా పెండింగ్ ట్రాన్స్ పోర్ట్ బిల్లుల చెల్లింపు, పాత గన్ని బ్యాగుల సమస్య,ఎఫ్ సి ఐ , 67% ఈల్డింగ్ వంటి సమస్యలన్నిటిని పరిష్కరించేందుకు ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు. ఇందులో భాగంగా గడిచిన అక్టోబర్ నుండి ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ ట్రాన్స్ పోర్ట్ బిల్లుల చెల్లింపులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 1400 కోట్లు చెల్లించినట్లు చెప్పారు. తక్కిన బిల్లులను ప్రభుత్వం దశలవారీగా చెల్లిస్తోందని అప్పటివరకు వేచి ఉండాలని కోరారు. పాత గన్ని బ్యాగులకు సంబంధించిన సమస్యను పరిష్కరిస్తామని, ఇందుకుగాను రైస్ మిల్లుల వారిగా పాతగన్నీ బ్యాగుల సమాచారాన్ని సేకరించాలని ఇన్చార్జి జిల్లా పౌర సరఫరాల అధికారిని ఆదేశించారు. రైస్ మిల్లర్లు ప్రభుత్వ నిబంధనల ప్రకారం రిజిస్టర్ లను సరిగా నిర్వహించాలని ,మిర్యాలగూడ ప్రాంతంలో వెంటనే కొనుగోళ్లు,ఆన్ లోడ్ ప్రారంభించాలని, కొనుగోలు కేంద్రాల నుండి మిల్లులకు ధాన్యం వచ్చినప్పుడు టెక్నికల్ పర్సన్ తో పాటు, హమాలీలను సిద్ధంగా ఉంచుకోవాలని చెప్పారు. జిల్లా యంత్రాంగం తరఫున రైస్ మిల్లర్లకు పూర్తి సహకారం అందిస్తామని, అదేవిధంగా మిల్లర్లు సైతం వ్యవహరించాలని, ఎఫ్ సి ఐ నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తే ఎవరిని ఉపేక్షించమని చెప్పారు. ధాన్యం కొనుగోలులో గత ఖరీఫ్ సీజన్లో జరిగిన చిన్న చిన్న లోపాలన్నింటిని అధిగమించడం జరుగుతుందని తెలిపారు. అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలులో మిల్లర్లు ఖరీఫ్ లో లాగే రబీలో సైతం సహకారం అందించాలని, ఏలాంటి ఇబ్బందులకు ఆస్కారం లేకుండా ధాన్యాన్ని దించుకోవాలని, ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని ,2022- 23 ఆక్షన్ ధాన్యం, ఫిలిప్పీన్స్ కు చెల్లించాల్సిన ధాన్యం డెలివరీ కచ్చితంగా ఇవ్వడం ,ధాన్యం వాహనాలను తక్షణమే ఆన్ లోడ్ చేసుకుని వెంటనే పంపడం వంటివి చెయ్యాలని అన్నారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ మాట్లాడుతూ గత సీజన్లో ధాన్యం కొనుగోలు జిల్లాలో బాగా జరిగాయని, ఈసారి అదేవిధంగా నిర్వహించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని, మిల్లర్లు అన్ని రకాల ధాన్యాన్ని దించుకోవాలని కోరారు. పౌరసరఫరాల జిల్లా మేనేజర్ మరియు ఇన్చార్జి డిఎస్ఓ హరీష్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, మార్కెటింగ్ శాఖ ఏడి ఛాయాదేవి, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి మాట్లాడారు.అంతకు ముందు జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు నారాయణ, భద్రాద్రి, మిర్యాలగూడ, చిట్యాల, హాలియా, నల్గొండ, దేవరకొండ, తదితర ప్రాంతాల రైస్ మిల్లర్ల సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ ప్రభుత్వం కోరినట్లుగా అన్ని రైస్ మిల్లులు బ్యాంకు గ్యారంటీని దాదాపు ఇచ్చాయని, గన్ని బ్యాగుల సమస్యను తీర్చాలని ,పెండింగ్ ట్రాన్స్:పోర్ట్ చార్జీలు చెల్లించాలని, టెండర్ ధాన్యం, తదితర విషయాలలో సహకరించాలని కోరారు.

# సీఎం సభకి ముమ్మర ఏర్పాట్లు



## సభా స్థలి పరిశీలన

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**హుజుర్ నగర్,అక్షిత ప్రతినిధి :**





హుజూర్ నగర్ పట్టణంలో ఉగాది పర్వదినాన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా సన్న బియ్యం పంపిణి కార్యక్రమానికి ముమ్మర ఏర్పాట్లు జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.మంగళవారం హుజర్ నగర్ పట్టణంలో ముఖ్యమంత్రి సభా ఏర్పాట్లను జిల్లా ఎస్పి నరసింహతో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ సభా జరిగే ప్రాంగణం పరిశీలిస్తూ హెలిప్యాడ్ దిగే వద్ద విద్యుత్ స్తంబాలు తొలగించి ఆ లైన్ లో ఉన్నా విద్యుత్ సరఫరా ను వేరే రూట్ లో సరఫరా చేయాలని , హెలిప్యాడ్ నుండి సభా వేదిక వరకు అప్రోచ్ రోడ్డును వేయాలని,బారికేడ్లు నిర్మించాలని తెలిపారు.విఐపి, అధికారుల పార్కింగ్ లను పరిశీలించారు.హెలిప్యాడ్ ను, అప్రోచ్ రోడ్లు 27 వ తారీఖు సాయంత్రం లోపు పూర్తి చేయాలని తెలిపారు.ప్రజలు ఎక్కువ గా వస్తారు కాబట్టి ట్రాఫిక్ సమస్య లేకుండా పలు చోట్ల పార్కింగ్ స్థలాలను పరిశీలించారు. పార్కింగ్ స్థలాలకి వెళ్లే రోడ్లలో గుంటలు పూడ్చి, రోలింగ్ ద్వారా చదును చేయాలని, దారి పొడువునా ఏమైనా చెట్ల కొమ్మలు అడ్డు వస్తే తొలగించాలని, పార్కింగ్ లో ఫ్లడ్ లైట్స్ ఏర్పాటు చేయాలని, ప్రతి పార్కింగ్ లో రెండు దారులు తయారు చేయాలని మున్సిపల్ కమిషనర్ కి సూచించారు.తదుపరి హుజూర్ నగర్ ఆర్డీఓ కార్యాలయంలో ముఖ్యమంత్రి పర్యటన ఏర్పట్లపై కలెక్టర్ అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ హెలిప్యాడ్, పార్కింగ్, వి ఐ పిలకు ప్రోటోకాల్,సభవేదిక వద్ద తహసీల్దార్ లకి ఇంచార్జి విధులు కేటాయించామని ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా జాగ్రత్తగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఎండకాలం కాబట్టి ప్రజలకోసం చల్లని త్రాగునీరు, మజ్జిగ ఏర్పాట్లు చేయాలని ప్రతి సెక్టార్ కి ఎంపిడిఓ, ఎంపిఓ ఇంచార్జిగా ఉంటూ పంచాయతీ సెక్రటరీలను సపోర్ట్ గా ఉంచుకుంటూ గ్రామ పంచాయతీ సిబ్బంది సహాయంతో సభకు వచ్చిన ప్రజలకి త్రాగునీరు, మజ్జిగ అందజేయాలని తెలిపారు. అధికారులు ఐడి కార్డులు ధరించాలని అన్నారు. సమాచార శాఖ ద్వారా తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులచే ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలపై సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ లు శ్రీనివాసులు,సూర్యనారాయణ, తహసీల్దార్లు నాగార్జున రెడ్డి,కమలాకర్, మంగా, జ్యోతి, కవిత, సైదులు, సురేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి, అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY



# తెలంగాణ దిక్సూచి

బుధవారం, 26 మార్చి 2025 పేజీలు : 8

## 6 గ్యారెంటీలను అమలుపరచాలి




వార్త 8లో

# తాగు నీటి ఇబ్బందులుండొద్దు

## జడ్పి సిఇఓ ప్రేంకరణ్ రెడ్డి



వార్త 2లో




## 1994- 95 బ్యాచ్ ఎస్ఎస్సి విద్యార్థుల విరాళం

వార్త 8లో



## పార్లమెంట్ ముట్టడించిన జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు

వార్త 8లో

## ఢిల్లీ పార్లమెంట్ ముట్టడిలో స్వల్ప ఉద్రిక్తత

–రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజనీకి స్వల్ప గాయాలు

ఖమ్మం /అక్షిత బ్యూరో :

ఢీల్లీలో సంసద్ ఘెరావ్ పార్లమెంట్ ముట్టడి కార్యక్రమంలో భాగంగా పోలీసులతో స్వల్ప ఉద్రిక్తత నేలకొంది.తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజనికి స్వల్ప గాయాలయ్యాయి.ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కే క్రాంతి కుమార్ ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు దేవరకొండ రాజీవ్ గాంధీ తదితరులు పాల్గొన్నారు.




# బియ్యం దందా ముఠా అరెస్ట్

పిడిఎస్ బియ్యాన్ని ఆంధ్రకు అక్రమ రవాణ

లారీ, 2 బొలెరో వాహనాలు, 74 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం స్వాధీనం

అక్రమ దందాలకు పాల్పడితే రౌడీ షీట్ పిడి యాక్ట్ నమోదు

డిఎస్ పి రాజశేఖర్ రాజు



వార్త 2లో



## కొత్త సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకుందాం

వార్త 8లో

# తాగు నీటి ఇబ్బందులుండొద్దు

## జడ్పి సిఇఓ ప్రేంకరణ్ రెడ్డి

**మిర్యాలగూడ, మార్చి 25 అక్షిత ప్రతినిధి :**

తాగు నీటి ఇబ్బందులుండొద్దు. పకడ్బందీ ప్రణాళికతో అధికారులకు వ్యూహాత్మకంగా పని చేయాలి.ముఖ్య కార్యనిర్వహక అధికారి ఎన్. ప్రేమ్ కరణ్ రెడ్డి మిర్యాలగూడ మండల పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఎపియంలతో వేసవికాలంలో త్రాగునీటి సరఫరా, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు, ఆస్తిపన్నుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఏప్రిల్, మే నెలలో త్రాగునీటికీ ఇబ్బందులు లేకుండా ప్రణాళికా బద్ధంగా ప్రజలకు అందించాలన్నారు. నీటిని వృధా చేయకూడదని తెలిపారు. పశువులను, వాహనములు కడుగుటకు మిషన్ భగీరథ నీళ్లు ఉపయోగించరాదన్నారు. గ్రామాలలో వీధి నల్లాలకు ఆన్ ఆఫ్ బిగించాలన్నారు. నీటి కరువు వచ్చే సూచనలున్న గ్రామాలలో రైతుల నుండి వ్యవసాయ అద్దె బోర్లు స్వీకరించుటకు సిద్ధం చేసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ త్రాగునీటి నిర్వహణకు మిర్యాలగూడ మండలంలో 30 గ్రామములలో డిఎంఎఫ్టి గ్రాంట్ నుండి రూ.21.50 లక్షలతో మంజూరు చేసిన పనులు వేగవంతంగా పూర్తి చేసి గ్రామాలలో నీటికి ఇబ్బంది లేకుండా ప్రజలకు త్రాగునీరు సరఫరా అందించాలని పంచాయతీ కార్యదర్శులను కోరారు. ఉపాధి హామీ పనులు కేవలం ఎనిమిది గ్రామాలలో మాత్రమే నిర్వహిస్తున్నారని వరి కోతలు పూర్తయిన తర్వాత ఉపాధి హామీ పనుల్లో కూలీల శాతం పెంచాలని టెక్నికల్ అసిస్టెంట్లకు ఫీల్డ్ అసిస్టెంట్లకు తెలిపారు. అన్ని గ్రామ పంచాయతీ నర్సరీలలో మొక్కలు టార్గెట్ ప్రకారంగా పెంచాలన్నారు. ఆస్తిపన్ను 92 శాతం వసూలు చేసినారని, మిగిలిన ట్యాక్స్ ఈ నెల 31వరకు వసూలు చేసి ఆన్లైన్ చేయించాలని పంచాయతీ కార్యదర్శులకు తెలిపారు. అనంతరం విలేఖరులతో మాట్లాడుతూ జిల్లాలో తాగు నీటి అవసరాలు తీర్చాడానికి జిల్లా కలెక్టర్ ఎండిఎఫ్ కింద సుమారు రూ. 5.10 కోట్లు కేటాయించారని ఆయన తెలిపారు. ఇప్పటివరకు జిల్లాలో ఆస్తి పన్ను సమావేశంలో ఎం.శేషగిరిశర్మ, డివిజనల్ పంచాయతీ అధికారిరాఘవరావు, మండల పంచాయతీ అధికారి మాతంగి రమేష్, డిప్యూటీ ఈఈ వెంకట్ రెడ్డి, ఏఈ ఆర్డబ్ల్యూఎస్ ఉమామహేశ్వరి ఏఈ పంచాయతీ రాజ్ వరలక్ష్మి, ఏఈ గ్రిడ్సుస్మిత, సింధు, ఉపాధి పథకం పాల్గొన్నారు.



# యువత ఆన్ లైన్ బెట్టింగ్ కు బానిస కావొద్దు

### తల్లిదండ్రులు పిల్లల కదలికలపై నిఘా పెట్టాలి

### కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంగుల వెంకట్ రాజిరెడ్డి

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**



మండల యువత,విద్యార్థులు ఆన్ లైన్ అక్రమ క్రికెట్ బెట్టింగ్ యాప్ లకు అలవాటు పడి అప్పుల పాలై జీవితాలు నాశనం చేసుకొని ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంగుల వెంకట్ రాజి రెడ్డి అన్నారు.అక్రమ బెట్టింగ్ యాప్లలో బెట్టింగ్ కు పాల్పడి ఆన్లైన్ గేమ్స్ ఆడి తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చు అన్న భ్రమలో యువత విద్యార్థులు బెట్టింగ్ యాప్స్ కి బానిసలుగా మారి అప్పులపాలై ప్రాణాల మీదకు తెచ్చుకొని విలువైన ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. సోషల్ మీడియాలో వీటిని ప్రోత్సహించడం వల్ల యువతలో దీని వ్యసనం పెరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు తమ పిల్లల కదలికలపై నిఘా పెట్టి తప్పుడు మార్గంలో పయనించకుండా జాగ్రత్త వహించాలని కోరారు.తల్లిదండ్రులు పిల్లలపై కోటి ఆశలతో రెక్కలు ముక్కలు చేసుకుని ఉన్నతమైన విద్యలు చదివించి ఉద్యోగాలలో స్థిరపడతారని ఆశతో ఉన్నారని అలాంటి గొప్ప తల్లిదండ్రుల ఆశలు నిరాశలు చేయవద్దని తెలిపారు.యువత పెడదారిని వదిలి సన్మార్గంలో నడిచి తల్లిదండ్రుల,పెద్దల గురువుల మాటలు విని ప్రయోజకులుగా ఎదగాలన్నారు. పిల్లలు ఉన్నత శిఖరాలలో కూర్చున్నప్పుడే తల్లిదండ్రులతో పాటు సమాజం కూడా మనల్ని గౌరవిస్తుందని తెలిపారు.

# బియ్యం దందా ముఠా అరెస్ట్

### పిడిఎస్ బియ్యాన్ని ఆంధ్రకు అక్రమ రవాణ

### లారీ, 2 బొలెరో వాహనాలు, 74 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం స్వాధీనం

### అక్రమ దందాలకు పాల్పడితే రౌడీ షీట్ పిడి యాక్ట్ నమోదు

### డిఎస్ పి రాజశేఖర్ రాజు

**మిర్యాలగూడ, మార్చి 25 అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో అక్రమంగా పిడిఎస్ బియ్యాన్ని ఆంధ్రకు తరలిస్తున్న ముఠాను, ఒక లారీ 2 బొలోరాలు, 74 క్వింటాళ్ల బియ్యాన్ని అదుపులోకి తీసుకున్నట్లు మిర్యాలగూడ డిఎస్పి కె. రాజశేఖర్ రాజు మంగళవారం వెల్లడించారు. స్థానిక సబ్ డివిజన్ కార్యాలయంలో నిందితులను మీడియా ఎదుట ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 21న మిర్యాలగూడ మండలం కొత్తగూడెం శివారులో రూరల్ పోలీసులు వాహనాల తనిఖీ చేస్తుండగా, ఒక లారీ, బొలెరో వాహనం అనుమానాస్పదంగా నిలిచి ఉండటంతో తనిఖీ చేసేందుకు వస్తున్న పోలీసులను చూసి నిందితులు పారిపోగా డ్రైవర్ దేవరకొండ అమ్మోరును పట్టుకొని, వాహనాలు పరిశీలించగా 66 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం ఉండటంతో వాహనాలను స్టేషన్ కు తరలించి విచారించగా పల్నాడు జిల్లా దాచేపల్లికి చెందిన మందపాటి నరసింహారావు, మందపాటి నరేందర్, మాదినేటి చంద్రశేఖర్, అప్పారావుల ఆధ్వర్యంలో తెలంగాణలో పలు ప్రాంతాలలో తక్కువ రేటుకు బియ్యం కొనుగోలు చేసి పిడుగురాళ్లలోని కోళ్ల ఫారాలకు, కృష్ణపట్నం పోర్టు ద్వారా విదేశాలకు ఎగుమతి చేస్తూ అక్రమ వ్యాపారం కొనసాగిస్తున్నారని తెలిపారన్నారు. ఈ కేసులో చంద్రశేఖర్ నరేందర్ లను అదుపులోకి తీసుకోగా మిగిలిన నిందితులు పరారీలో ఉన్నట్లు తెలిపారు. మరొక సంఘటనలో నాగార్జునసాగర్ సరిహద్దు చెక్ పోస్ట్ వద్ద ఈనెల 21న అనుమానాస్పదంగా వస్తున్న బొలెరో వాహనాన్ని పాప ఎందుకు ప్రయత్నించగా భారీ కేడ్లను ధ్వంసం చేస్తూ పారిపోయేందుకు ప్రయత్నించడంతో పట్టుకుని అందులో ఉన్న నిందితులు పల్నాడు జిల్లాకు రెంటచింతలకు చెందిన నెమలి నాగిరెడ్డి, మధులను అదుపులోకి తీసుకొని వాహనాన్ని పరిశీలించగా, 22 బస్తాలలో 8 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం ఉండటంతో స్టేషన్ కు తరలించి లోతుగా విచారణ చేపట్టగా రెంటచింతలకు చెందిన నారాయణ, ఓంకార్ రెడ్డి, అనుముల మండలం చలకుర్తి కి చెందిన సైదిరెడ్డి, నెల్లికల్ కు చెందిన శ్రీధర్ రెడ్డిలు ముఠాగా ఏర్పడి పిడిఎస్ బియ్యం దందా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మిగిలిన నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. రెండు ఘటనలను చాకచక్యంగా చేదించిన మిర్యాలగూడ రూరల్ సీఐ పి. నాగదుర్గాప్రసాద్, సాగర్ సిఐ బీసన్న, ఎస్ఐలు లక్ష్మయ్య, సంపత్, ఏఎస్ఐ గురునాథం, సిబ్బంది సురేష్, నాగేంద్ర, జావీద్, సతీష్ బాబు, నరసింహలను ప్రత్యేకంగా అభినందించారు. పిడిఎస్ బియ్యం అక్రమ వ్యాపారానికి పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని, రౌడీ షీట్, పిడి యాక్ట్ నమోదు చేస్తామని డిఎస్పీ హెచ్చరించారు. అక్రమ దందాను కట్టడి చేస్తున్న కేటుగాళ్లు ప్రజా రవాణా వాహనాలను వినియోగించుకొని పోలీసుల కళ్ళు కప్పి అక్రమ దందాలకు పాల్పడుతున్నారన్నారు. అక్రమ దందాలపై నిరంతరం పోలీస్ నిఘా ఏర్పాటు చేసి అణచివేస్తామని హెచ్చరించారు.



# దుర్గమ్మకు ప్రత్యేక పూజలు చేసిన కాంగ్రెస్ నాయకులు

**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

మండలంలోని టీకే తండాలో దుర్గమ్మ ఉత్సవాల సందర్భంగా తండావాసుల ఆహ్వానం మేరకు మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హమ్యా నాయక్ దుర్గామాత ఉత్సవాలలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామస్తులతో కలిసి ఉత్సవాలలో పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకోవడంతో సంతోషకరంగా ఉందని, అమ్మవారి ఆశీస్సులు తండావాసుల అందరిపై ఉండాలని ఆకాంక్షించారు.ఏ సమస్యలు ఉన్న నేరుగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని, ఆలయ అభివృద్ధికి, గ్రామంలోని సమస్యల పరిష్కారం తమ వంతు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బొమ్మెర కళ్యాణ్ గౌడ్, మండల బీసీ సెల్ అధ్యక్షులు మచ్చ కుమారస్వామి, గ్రామ పార్టీ అధ్యక్షులు బానోత్ నవీన్, నాయకులు బాలాజీ, నరసింహ, రాజా తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ను ప్రారంభించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నేనావత్ కిషన్ నాయక్

**మల్లేపల్లి / అక్షిత ప్రతినిధి :**

కొండ మల్లేపల్లి పట్టణ కేంద్రంలో వాలీబాల్ రాష్ట్ర స్థాయి టోర్నమెంట్ ను ప్రారంభించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నేనావత్ కిషన్ నాయక్ ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ క్రీడాల వల్లే మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి అని క్రీడాకారులకు నా వంతుగా ఎప్పుడూ సహాయ సహకారాలు ఉంటయాని అయన అన్నారు. ఈ సందర్భంగా టోర్నమెంట్ నిర్వాహకులు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నేనావత్ కిషన్ నాయక్ కి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఇస్లావత్ అభిషేక్ ,నేనావత్ రమేష్ నాయక్ ,లక్ష్మణ్ నాయక్ ,లతీఫ్, హబీబ్ ,అభిరూబ్ ,అఖిల్, టోర్నమెంట్ నిర్వాహకులు క్రీడాకారులు తదితరులు ఉన్నారు.



# ఇఫ్తార్ మత సామరస్యానికి ప్రతీక...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

ఇఫ్తార్ సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ శాసనసభ్యులు కడియం శ్రీహరి అన్నారు. రంజాన్ పండుగను పురస్కరించుకొని మంగళవారం స్టేషన్ఘన్పూర్ లోని ఈ ఆర్ ఎల్ గార్డెన్లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తో కలిసి శాసనసభ్యులు కడియం శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ... రంజాన్ పండగ పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలియజేస్తూ అత్యంత భక్తిశ్రద్ధలతో నెల రోజులు ఉపవాస దీక్షలు చేపడతరన్నారు రంజాన్ పండగ ముస్లిం సోదరుల జీవితాలలో కొత్త దనం నింపాలని కోరుకుంటూ ఇఫ్తార్ నిర్వాహకులకు అభినందనలు తెలియజేశారు. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ మాట్లాడుతూ... ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపుతూ రంజాన్



పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. అంతకుముందు ముస్లిం సోదరులు కలెక్టర్ తో పాటు శాసనసభ్యులు కడియం శ్రీహరి ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ ఇఫ్తార్ కార్యక్రమంలో ఆర్డిఓ డి.ఎస్.వెంకన్న, తాసిల్దార్ శ్రీనివాసరావు, పోలీస్ అధికారులు, మాజీ కోఆప్షన్ సభ్యులు ఇఫ్తార్ నిర్వాహకులు యాకూబ్ పాషా తదితరులు పాల్గొన్నారు

# బాధిత కుటుంబానికి అండగా పరుపాటి శ్రీనివాసరెడ్డి

**రాయపర్తి అక్షిత ప్రతినిది**

మండల కేంద్రానికి చెందిన బీ ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఐత కుమార్ కుమారుడు అయిత షారున్ కుమార్ అనారోగ్యంతో వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు ఎస్ఆర్ ఆర్ ప్రతినిది లేతాకుల



రంగారెడ్డి బాధితుఎన్ని పరామర్శించి , 6000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ అయిత రామచందర్, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రామ్, పార్టీ ముఖ్య నాయకులు అయిత రాజు, రవి, పీరని రవీందర్, పీరని రాజు తదితరులు పాల్గొన్నారు.

# సమీకృత కార్యాలయాల భవన సముదాయం వద్ద చలివేంద్రం ప్రారంభం...!

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్...!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

ఎండల తీవ్రత అధికంగా ఉన్న కారణంగా ప్రజలు చలివేంద్రాలను వినియోగించుకొని దాహార్తిని తీర్చుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. మంగళవారం, జిల్లా సమీకృత కార్యాలయాల భవన సముదాయ మెయిన్ గేట్ వద్ద సెర్ప్ - గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జిల్లా సమాఖ్యచే చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ రిబ్బన్ కత్తిరించి, ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. వివిధ పనుల నిమిత్తం, అలాగే కలెక్టరేట్ కు వచ్చే అర్జీదారులు, సందర్శకులు వేసవి తాపం నుంచి సేద తీరేందుకు




వీలుగా ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభిన ందనీయమని పేర్కొన్నారు. ప్రజలంతా ఈ చలివేంద్రాన్ని వినియోగించుకొని తమ దప్పికను తీర్చుకోవాలని కోరారు. అనంతరం ప్రజలకు కలెక్టర్ మంచి నీటిని అందించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీవీ వసంత, ఎల్డీఎం శ్రీధర్, సమాఖ్య మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



# సిద్దేశ్వర స్వామి శ్రీ సిద్దిలగుట్ట హుండీ ఆదాయం 3,8,0145/-



**జనగామ/ బచ్చన్నపేట/ సిద్దుల గుట్ట, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని సిద్దుల గుట్ట... ప్రముఖ పుణ్యక్షేత్రాలలో ఒకటైన సిద్దేశ్వర స్వామి దేవస్థానం హుండీ లెక్కింపు మంగళవారం జరుపగా... 3,8,0145/- రూపాయలు వచ్చాయని... ఆలయ ఈవో చిందం వంశీ, నల్గొండ జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్స్పెక్టర్ వెంకట లక్ష్మీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు ఓం నమశ్శివాయ, పాలకవర్గ సభ్యులు చైర్మన్ ఆముదాల మల్లారెడ్డి , ధర్మకర్తలు నిమ్మ కరుణాకర్ రెడ్డి, వల్లాల సత్యనారాయణ, రామకృష్ణ, పెనుమెల్లి వెంకటేష్, కాశిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఈర్ల శివరాములు, నేరెళ్ల రాజయ్య గౌడ్, కార్యాలయ సిబ్బంది లక్ష్మీకాంతరెడ్డి, భాను ప్రకాష్ రెడ్డి, అర్చక సిబ్బంది, దేవాదాయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కోర్టు విధులు భాహిష్కరించి నిరసన వ్యక్తం చేసిన న్యాయవాదులు

**దేవరకొండ / అక్షిత ప్రతినిధి :**

దేవరకొండ కోర్టులో న్యాయవాదులు విధులకు భాహిష్కరించి న్యాయవాది ఇజ్రాయెల్ ను దారుణంగా హత్య చేసిన దుండగుని కఠినంగా శిక్షించాలి నిరసన వ్యక్తం చేసి బాబాసాహెబ్ అంబేద్కర్



విగ్రహానికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అడ్వొకేట్ యాక్ట్ ను తీసుకువచ్చి న్యాయవాదులకు న్యాయవాదుల కుటుంబాలకు రక్షణ కల్పించే విధంగా చట్టాలు తీసుకురావాలని ప్రభుత్వాలను కోరారు. ఈ కార్యక్రమంలో గాజుల ఆంజనేయులు,షోకత్ అలీ,ముస్తక్ అహ్మద్,రాములు,ఉమామహేశ్వర్,రమేష్, సురేష్, రియాజ్, శ్రీనివాస్, అశోక్,రవి,ఎర్ర కృష్ణ,కిషన్, జగదీశ్వర్,యాదయ్య,శ్రీనివాస్, గణేష్,ఆంజనేయులు,రమేష్, సాయి,వెంకటేష్,రాజకుమార్ పాల్గొన్నారు.



# అభివృద్ధి కామడ దూరంలో ఉన్న తుర్కపల్లి సూరారం బాచుపల్లి గ్రామాల సమస్యలు పరిష్కరించాలి

## రోజుకు చేరుకున్న సిపిఎం పాదయాత్ర

## గ్రామాల్లో పలు సమస్యలపై అధ్యయనం

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**



మండలంలో అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న తుర్కపల్లి,సూరారం, బాచుప్పల గ్రామాల్లో అపరిష్కృతంగా ఉన్న సమస్యలు పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జిల్లాల పెంటయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల సమగ్రాభివృద్ధి ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజా చైతన్య పాదయాత్ర మూడో రోజుకు చేరుతుంది. తుర్కపల్లి సూరారం బాచుప్పల పల్లివాడ మునిపంపుల గ్రామాల్లో యాత్ర బృందం పర్యటించి ప్రజల్ని సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పాదయాత్ర బృందం సారధి జల్లెల పెంటయ్య మాట్లాడుతూ



మండల కేంద్రానికి దూరంగా ఉండబడిన గ్రామాలైన తుర్కపల్లి సూరారం బాచుప్పల గ్రామాల్లో సమస్యలు తీవ్రంగా వేధిస్తున్నాయని. పాఠశాలల్లో టీచర్లు ఇతర ప్రభుత్వ సిబ్బంది రవాణా సౌకర్యం లేక రావడానికి ఇబ్బంది పడుతున్నారు. అస్తవ్యస్తంగా ఉన్న రోడ్లు గుంతలమయంగా మారడంతో ప్రయాణాలు నరక కోపంగా మారుతున్నాయి. బస్సులు రాక విద్యార్థులు మండల కేంద్రానికి వచ్చి చదువుకోలేక విద్యను మధ్యలోనే మానేస్తున్నారు. తుర్కపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ భవనం నిర్మాణ దశలోనే ఆగిపోయింది. సూరారం గ్రామంలో పశువుల దావకాన నిర్మించి సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటికీ పూర్తి కావడం లేదు. మూసి కాల్వ ఇండ్ల సమీపంలో ఉండడంతో అధిక వర్షాలు వచ్చినప్పుడు నీరు ఇండ్లలోకి రావడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. అమ్మనబోలు నుండి సూరారం రహదారిలో కల్వర్టు లేక అధిక వర్షాలు వచ్చినప్పుడు రోడ్డు దాటలేకపోతున్నారు. ఉప్పు చెరువు దగ్గర రోడ్డుకు ఉన్న భద్రత కూడా కూలి ప్రమాదంగా తలపిస్తున్నది. గ్రామాల ప్రత్యేక అధికారులు కనీసం గ్రామ వైపు చూసే పరిస్థితి లేదు సమస్యలపై కేంద్రీకరించేవారు లేరు. ఉపాధి కూలీకి పోతే ?100 కూడా పడడం లేదని కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పాదయాత్ర బృందం సభ్యులు, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, బోయిని ఆనంద్, కందుల హనుమంతు, మండల కమిటీ సభ్యులు, గన్నెబోయిన విజయ భాస్కర్, వేముల సైదులు, బోడిగే రజిత, గొరిగే సోములు, మేడి గణేష్, కొమ్ము అంజమ్మ, శానగొండ రాము, పాదయాత్ర సమన్వయకర్తలు వనం ఉపేందర్,బల్గురి అంజయ్య, కల్లూరి నగేష్,తొలుపునూరి శ్రీనివాస్, అవగంటి రవీందర్ ,మెట్టు శ్రవణ్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంటపాక శివకుమార్ ఈర్లపల్లి ముత్యాలు,గాదె నరేందర్, మునికుంట్ల లెనిన్, పుట్టల ఉదయ్ కుమార్, ఇతరులు పాల్గొన్నారు.





# బీసీ రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణ బిల్లులు చారిత్రాత్మకం

## రెండు బిల్లుల ఆమోదంపై దేశానికి ఆదర్శంగా తెలంగాణ

## 30 ఏళ్ల వర్గీకరణ పోరాటానికి తెర..

## రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని నెరవేర్చిన తెలంగాణ ప్రజా ప్రభుత్వం..

## ఇందిరమ్మ రాజ్యంలో అన్ని వర్గాలకు సమన్యాయం

## మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు టి. ప్రవీణ్‌కుమార్

**అందోలు, అక్షిత ప్రతినిధి :**

ఎన్నో ఏళ్ల సమస్యల పోరాటాలకు శాశ్వత పరిష్కారం చూపేలా ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేలా బీసీలకు రాజకీయ, ఉద్యోగ, విద్య, ఆర్థిక రంగాలలో 42 శాతానికి రిజర్వేషన్ల పెంపు బిల్లు,ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదింపజేయడం చారిత్రాత్మకమని మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు టి.ప్రవీణ్‌కుమార్ ముదిరాజ్ అన్నారు.అసెంబ్లీ లో బీసీ బిల్లు ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదంపై హర్షం వ్యక్తం చేస్తూ రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖమంత్రి సీ. దామోదర రాజనర్సింహా,టీపీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చుతూ, అన్ని వర్గాలకు సమన్యాయం జరిగేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం ప్రజా పాలనను ముందుకు తీసుకెళ్తోందని తెలిపారు. బీసీ సమాజానికి రాజకీయ, విద్య, ఉద్యోగ, ఆర్థిక రంగాలలో న్యాయం జరిగేలా బీసీ రిజర్వేషన్లు 42శాతానికి పెంచడం, ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదించడం ద్వారా యావత్ బహుజన



సమాజానికి మేలు చేకూర్చిందన్నారు. 95 ఏళ్ల తర్వాత తెలంగాణబ్యూలో బీసీ కులగణన నిర్వహించడం చారిత్రాత్మకమన్నారు. ఇప్పటి వరకు బీసీ, ఎస్సీ వర్గాల హక్కులను కాపాడే దిశగా ఎటువంటి చర్యలు తీసుకోని ప్రభుత్వాలతో పోల్చినప్పుడే కాంగ్రెస్ పార్టీ తీసుకున్న ఈ చారిత్రాత్మక నిర్ణయాలు ఎంత కీలకమో అర్థమవుతుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఈ చారిత్రాత్మక నిర్ణయాల్లో ప్రత్యేక పాత్ర పోషించారని, ఈ నిర్ణయాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తాయని, రాహుల్ గాంధీ నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీ మాటలు కాదు, చేతల్లో చూపే పార్టీ అని మరోసారి నిరూపించుకుందని తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ లోక్ సభ విపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు అన్ని వర్గాలకు సమన్యాయం జరిగేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం ప్రజాపాలన కొనసాగిస్తుందన్నారు. ముఖ్యంగా జనాభా దామాషా ప్రకారం బీసీలకు రాజకీయంగా ఆర్థికంగా జరుగుతున్న అన్యాయాన్ని గుర్తించిన ప్రజా ప్రభుత్వం బీసీ కులగణన నిర్వహించి బీసీ రిజర్వేషన్లు పెంచేలా అసెంబ్లీలో బిల్లు పెట్టి ఆమోదింపజేయడం ద్వారా యావత్ బీసీ సమాజానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేలు చేకూర్చారని కొనియాడారు. మరోవైపు ఎస్సీ వర్గీకరణ పోరాటాన్ని ఆ వర్గ ప్రజల ఆకాంక్షలను గౌరవించి ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ఆమోదింపజేసి 30 ఏండ్ల కలను సాకారం చేశారని కొనియాడారు. స్వాతంత్రం వచ్చినప్పటి నుండి కాంగ్రెస్ పార్టీ దళితులకు అండగా ఉంటోందన్నారు. ఒకే రోజు రెండు చారిత్రాత్మక బిల్లులను అసెంబ్లీ లో ప్రవేశ పెట్టడంతో పాటు ఉభయ సభలలో వాటిని ఆమోదించడం ద్వారా తెలంగాణ అసెంబ్లీ నిర్ణయాలు యావత్ భారతావనికే ఆదర్శంగా నిలుస్తాయనడంలో అతిశయోక్తి లేదన్నారు.

# పాఠకులకు అవసరమైన వసతుల కల్పనకు కృషి

### -జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
### -పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలను అందుబాటులో పెట్టాలి
### -జిల్లా గ్రంథాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

పాఠకులకు జిల్లా కేంద్రంలో ఉన్న గ్రంథాలయంలో అవసరమైన వసతుల కల్పనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో ఉన్న గ్రంథాలయాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. గ్రంథాలయంలో ఉన్న ఆర్వో వాటర్ ప్లాంట్ టాయిలెట్స్ నూతనంగా నిర్మించిన ప్రహరీగోడ ను పరిశీలించారు. ఆవరణ మొత్తం చదును చేయాలని అన్నారు. మొక్కలను పెంచాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలో ఉన్న పాఠకులతో పోటీ పరీక్షలకు సిద్ధం అవుతున్న అభ్యర్థులతో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ముచ్చటించారు. ఏ పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతున్నారు ఎటువంటి పుస్తకాలు కావాలో వివరాలు అందిస్తే పది రోజుల్లో అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు. పోటీ పరీక్షలకు సంబంధించి ప్రతి సంవత్సరం అప్ డేట్ అయిన పుస్తకాలను ఉంచాలని ఎప్పటికప్పుడు పాతవి మార్చాలని పాఠకులు యువకులతో చర్చించి పోటీ పరీక్షలకు సిద్ధం అయ్యేందుకు ప్రతి విభాగం వారీగా అవసరమైన పుస్తకాల జాబితాను తయారు చేసి వెంటనే అందించాలని కలెక్టర్ గ్రంథాలయ నిర్వాహకులకు సూచించారు. గ్రంథాలయంలో ఈ– లైబ్రరీ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అవసరమైన కంప్యూటర్లు హెడ్ సెట్ లను అందిస్తామని ఇంటర్నెట్ కనెక్షన్ ఏర్పాటు చేసి పాఠకులకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. లైబ్రరీలో పాఠకులందరికీ 15 రోజులలో ఐడి కార్డులు అందించాలని కలెక్టర్ సూచించారు. జీవితంలో ఉన్నత లక్ష్యాలను సాధించుకున్న తర్వాత ఇతరులకు సహాయం చేయాలనే దృక్పథం ఉండాలని కలెక్టర్ తెలిపారు. మరో నలుగురికి సహాయం చేసినప్పుడు వచ్చే సంతృప్తి అధికంగా ఉంటుందని అన్నారు. సమాజంలో మనం కోరుకునే మార్పు సాధనకు మనం కృషి చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ లైబ్రరీ పరిశీలన సందర్భంగా లైబ్రరీ కార్యదర్శి వి. అర్జున్ లైబ్రరీయన్ లు కె రవిబాబు బి. బాబు రావు క్లర్క్ విజయ్ భాస్కర్ పాఠకులు సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

# ఘనంగా శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి పండుగ మహోత్సవం

**సూర్యాపేట,అక్షిత ప్రతినిధి:**

సూర్యాపేట జిల్లాలోని చివేంల మండలం గాయంవారిగూడెం వద్ద శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి పండుగ మహోత్సవ వేడుకలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ వేడుకలు బంజారా సోదరులు వారి ఆచారం ప్రకారం కోరిన కోరికలు తీర్చే మా ఇలావేల్పు సాక్షాత్తు పరమశివుడు పుత్రిక అయిన రేణుక ఎల్లమ్మ తల్లి పండుగ జరుపుకోవడం చాలా పుణ్యం అని అన్నారు ఈ పండుగకు భక్తులు తరలివచ్చి భక్తిపారవశంతో పొంగిపొర్లినారు వారు మొక్కలు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ దేవత్ సైదులు నాయక్ కమల దంపతులు, కమిటీ సభ్యులు దేవత్ శ్రీను నాయక్ సక్కు, దంపతులు దేవత్ శంకర్ నాయక్, దేవత్ బబ్లు నాయక్, మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# సూర్య చంద్రులు ఉన్నంతకాలం ఎర్రజెండా ఉంటుంది

### సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి

చేర్యాల, అక్షిత ప్రతినిధి: ఈ ప్రపంచంలో సూర్యచంద్రులు ఉన్నంతకాలం ఎర్రజెండా ఉంటుందని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్ రెడ్డి తెలిపారు. సిపిఐ 100 వసంతాల వార్షికోత్సవాల సందర్భంగా మంగళవారం చేర్యాల పట్టణంలోని గాంధీ చౌరస్తా నుండి అంగడి బజార్ వరకు సీపీఐ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం షాది ఖానా ఫంక్షన్ హాల్ లో జరిగిన బహిరంగ సభకు సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ అధ్యక్షత వహించగా, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ.. 1925 డిసెంబరు 26న కాన్పూర్‌లో భారత కమ్యూనిస్టు సిపిఐ ఆవిర్భావమై వందేళ్లు పూర్తి అయిన సందర్భంగా సిపిఐ పార్టీ నిరంతరం భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం సామాజిక న్యాయం కోసం అణగారిన వర్గాల ఆశయాల సాధనకు పోరాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభించిన ప్రజావ్యతిరేక విధానాలపై అలుపెరగని పోరాటాలు నిర్వహిస్తూ వంద 100 సంవత్సరాల పోరాటాలు త్యాగాలు కలిగిన గొప్ప చరిత్ర కలిగిన ఏకైక పార్టీ సిపిఐ అని అన్నారు. ఈ ప్రపంచంలో




సూర్య ,చంద్రాదులు ఉన్నంతవరకు ఎర్రజెండా ప్రజల కోసం జీవిస్తూ ఉంటుందని, జాతీయ ఉద్యమంలో బ్రిటిష్ పాలకుల నుంచి భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని పోరాడిందన్నారు. హైదరాబాద్ నిజాం రజాకార్లకు వ్యతిరేకంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నిర్వహించి పేదల పక్షాన వెట్టి చాకిరిని రూపుమాపి దున్నేవాడికే భూమి కావాలని జరిగిన పోరాటాటంలో 4500 మంది కమ్యూనిస్టులు ప్రాణత్యాగం చేశారని 5 వేల గ్రామాలు రాజరికం పాలన నుండి విముక్తి పొందాయని 10 లక్షల ఎకరాలు భూమి పేదలకు పంచిన పోరాట ఘట్టం చరిత్రలో నిలిచిందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి పార్టీ శ్రేణులు బలమైన ఉద్యమ పోరాటాలు నిర్వహించాలని పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. అనంతరం సిపిఐ రాష్ట్ర నాయకులను సీనియర్ నాయకులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్, సిపిఐ జనగామ జిల్లా కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే సీహెచ్ రాజారెడ్డి, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపే మల్లేష్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బట్టు దయానంద రెడ్డి, అందే అశోక్, జాగిరి సత్యనారాయణ, ఎడల వనేష్, కిష్టాపురం లక్ష్మణ్, కనుకుంట్ల శంకర్, జేరిపోతుల జనార్ధన్, ఈరి భూమయ్య, కుడిక్యాల బాల్ మోహన్, గూడ పద్మ, రామగల్ల నరేష్, పిల్లి రజిని, పొన్నబోయిన మమత, ఉడుత సత్యనారాయణ, పొన్నబోయిన మహేందర్, శివలింగు కృష్ణ, కత్తుల భాస్కర్ రెడ్డి, గూడెపు సుదర్శన్, బంగారు ప్రేమ్ , నంగి కనకయ్య, వలబోజు నరసింహాచారి, కోయినేని వినయ్ , మరియు వందలాదిమంది కార్యకర్తలు పాల్గొన్నారు.



# నోబుల్ రికార్డు...

# మిర్యాలగూడకు ఖ్యాతి

## ఫాస్టేస్ట్ చెస్ మేట్ లో నోబుల్ బుక్ వరల్డ్ రికార్డు కార్తికేయ సొంతం

## ప్రపంచ స్థాయిలో చెస్ గ్రాండ్ మాస్టర్ గా కార్తికేయ ఎదగాలి

## కోచ్ మాశెట్టి దివ్యశ్రీ తల్లిదండ్రులు మహేష్ చంద్రకళను అభినందించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్





**మిర్యాలగూడ, మార్చి 25 అక్షిత ప్రతినిధి :**

ఫాస్టస్ట్ చెస్ మేట్లో నోబుల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ గుండా కార్తికేయ సాధించడం తెలంగాణకే గాక మిర్యాలగూడ నియోజకవర్గానికే గర్వకారణం అని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాస్టర్ గుండా కార్తికేయ, తల్లిదండ్రులు మహా టీవీ రిపోర్టర్ మహేష్ చంద్రకళ, కోచ్ మాశెట్టి దివ్యశ్రీలను అభినందించి స్వీట్లు తినిపించారు. తెలుగు రాష్ట్రాల్లోనే నల్గొండ జిల్లా మిర్యాలగూడ కు చెందిన కార్తికేయ, ఫాస్టస్ట్ చెస్ మేట్లో ఆంధ్ర రాష్ట్రానికి చెందిన నారా దేవాన్ష్ 11.59 నిమిషాలరికార్డును బ్రేక్ చేస్తూ కేవలం 9 నిమిషాల 41 సెకండ్లలో కార్తికేయ సరికొత్త ప్రపంచ రికార్డు చెస్ లో నెలకొల్పడం తెలంగాణ రాష్ట్రానికి గర్వకారమన్నారు. 10 సంవత్సరాల మాస్టర్ కార్తికేయ చెస్ లో నూతన రికార్డు సృష్టించి నోబెల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో స్థానం సాదించడం అభినందనీయమన్నారు. కార్తికేయ మేధో వికాసానికి పదును పెడుతూ ప్రపంచ రికార్డును నెలకొల్పటం సంతోషకరమన్నారు. రాబోయే రోజులలో కార్తికేయ, ప్రపంచ స్థాయి గ్రాండ్ మాస్టర్ గా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా డైమండ్ చెస్ అకాడమీ కోచ్, అంతర్జాతీయ చెస్ క్రీడాకారిణి మాశెట్టి దివ్యశ్రీని ప్రత్యేకంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ అభినందించారు. కార్యక్రమంలో డైమండ్ చెస్ అకాడమీ వ్యవస్థాపకులు లయన్ డైమండ్ మాశెట్టి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు మహబూబ్ అలీ బెజ్జం సాయి, జర్నలిస్టులు ఖాజ హామీదుద్దీన్, ఎండి.అస్లాం, ప్రభ వెంకన్న, అయూబ్, మంద సైదులు, రాంప్రసాద్, మనోజ్, వేణురెడ్డి, నక్క శ్రీనివాస్, జయరాజ్, నాగేందర్ పాల్గొన్నారు.



# పౌష్టికాహారంతోనే ఆరోగ్యం



**శాలిగౌరారం మార్చి 25 అక్షిత న్యూస్ :**

గర్భిణీ స్త్రీలు పరిశుభ్రత పాటిస్తూ పౌష్టికాహారం తీసుకున్నపుడే ఆరోగ్యంగా ఉంటారని మండల వైద్యాధికారి డాక్టర్ శ్వేత అన్నారు. శాలిగౌరారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శ్వేత మాట్లాడుతూ ప్రతి గర్భిణీ పుష్టికరమైనతీసుకొని డాక్టర్ల సలహాలు తీసుకొని ప్రభుత్వ ఆసుపత్రి లోనే ప్రసూతి కావాలన్నారు. పౌష్టికాహార దాతలు బాలిశెట్టిగూడెం గ్రామానికి చెందిన బట్ట అవనిజ కుమారుడు బట్ట సైదులు గర్భణి మహిళలలకు, ఆరోగ్య కేంద్రం సిబ్బందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో పిహెచ్ఎన్ రాములమ్మ,సూపర్ వైజర్లు దయామణి.లయన్ క్లబ్ చార్టర్ ప్రసిడెంట్ బుడిగె శ్రీనివాసులు,అధ్యక్షులు డెంకల సత్యనారాయణ, క్లబ్ ప్రతినిధులు మురారిశెట్టి కరుణాకర్,గుండు పరమేష్ ,బట్ట చిన సైదులు, కప్పల శ్రీకాంత్, కర్నాటి శివశంకర్,ఎఎన్ఎం లు, ఇందిర, జయమ్మ,ఆశా వర్కర్లు వల్లాల, ఊట్కూరు, బండమీదిగూడెం గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.

# ఖమ్మం మున్సిపల్ కార్పోరేషన్ బడ్జెట్ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్సీ తాతా మధు

ఖమ్మం /అక్షిత బ్యూరో :

ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ బడ్జెట్ సమావేశం నిన్న నిర్వహించగా ఎమ్మెల్సీ బిఆర్ఎస్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తాతా మధు హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూతెలంగాణ ఆవిర్భవించిన తర్వాత గత పది సంవత్సరాలో మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ నాయకత్వంలో మాజీ మున్సిపల్ మంత్రి కేటీఆర్ చొరవతో ఖమ్మం శరవేగంతో అభివృద్ధి జరిగిందన్నారు. జరిగిన అభివృద్ధి కుంటు పడకుండా ముందుకు తీసుకుపోవలసిన బాధ్యత ఈనాటి ప్రభుత్వం పై ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కి నిధులు సాధించడం కోసం జిల్లా మంత్రులు ప్రజాప్రతినిధులు మరియు మునిసిపల్ కార్పొరేషన్ పాలకవర్గం అంతా కలిసికట్టుగా పని చేయాలి. మున్సిపల్ అధికారులు మరియు సిబ్బంది నగర కార్పొరేటర్స్ తో సమన్వయం చేసుకొని పని చేయాలి. ప్రజల ఆశీర్వాదంతో గెలిచిన కార్పొరేటర్స్ తెలవకుండా అధికారులు డివిజన్లో కార్యక్రమాలు నిర్వహించడం పద్ధతి కాదు. ప్రజాస్వామ్యం లో ప్రజలకు జవాబుదారులు నగర కార్పొరేటర్లు మాత్రమే. అధికారులు కార్పొరేటర్లకు సమాచారం ఇస్తూ వారి నాయకత్వంలో పనిచేయాలి. నగరాన్ని జోనల్ వ్యవస్థగా ఏర్పాటు చేసే ఆలోచనలు పకడ్బందీగా నిర్వహించాలి. వ్యవస్థ ద్వారా మెరుగైన పాలన మరియు ఆదాయం పెంపొందించుకోవడం కోసం పక్కా ప్రణాళిక రూపొందించుకోవాలి. ఈ సమావేశం లో మున్సిపల్ చైర్మన్ పునుకొల్లు నీరజ కలెక్టర్ ముజామిల్ ఖాన్ మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, అడిషనల్ కలెక్టర్ శ్రీజ మరియు బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మక్బూల్ అన్ని డివిజన్ల కార్పొరేటర్ లు పాల్గొన్నారు.



# ఫోక్సో నిందితులను వెంటనే రిమాండ్ చేయాలి

## -వీరనారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్ర బాయి

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ప్రేమ పేరుతో మాయ మాటల ద్వారా మైనర్ బాలికను ప్రలోభాపర్చి శారీరకంగా అనుభవించడమే కాకుండా నగ్నంగా ఆమె ఫోటోలు వీడియోలు తీసి పెళ్లికి నిరాకరిస్తున్న ప్రధాన నిందితుడు తల్లితండ్రులైన ఇతర నిందితులను వెంటనే అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించాలని వీరనారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్ర బాయి ఉపాధ్యక్షురాలు జ్యోతి లు సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. మైనర్ బాలికను మోసం చేసి శారీరకంగా అనుభవించి ఆపై కొట్టి తిట్టడం మేకాకుండా బెదిరిస్తున్న అంశాలపై ఈనెల 18 న పోలీస్ కమిషనర్ 20 న జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశామని తెలిపారు. మైనర్ బాలిక ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండల కేంద్రంలో నివాసి ఆమెకు 15 సంవత్సరాల వయసు ఉండగా సదరు ప్రధాన నిందితుడు భూక్య నిఖిల్ కాగా ఈ విషయం గురించి అతని తల్లిదండ్రులు శంకర్ లాల్ ( ప్రభుత్వ ఉపాధ్యాయుడు ) సుజాత లకు చెప్పగా 2023 వ సంవత్సరం ఆగస్టు నెల 20 వ తేదీన పెద్దల సమక్షంలో ఎంగేజ్మెంట్ జరిపారు. దీని అనంతరం తమ కొడుకు సాఫ్ట్వేర్ ఇంజనీర్ అతడికి 50 లక్షలు కట్నం ఒక కారు 20 తులాల బంగారం ఇస్తామని సంబంధాలు వస్తున్నాయని నా పెళ్ళికి నిరాకరించారు. బెదిరించారు కొట్టారు. దీనిపై పోలీసులు ఫోక్సో ఆక్ట్ కింద కేసు నమోదు చేసి ఇప్పటివరకు నిందితులను రిమాండ్ చేయలేదని తెలిపారు. ఇప్పటికైనా విచారణ జరిపి తక్షణమే ఫో క్సో కేసు నిందితులను అరెస్ట్ చేసి రిమాండుకు తరలించాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే భర్త కేసు విషయంలో జోక్యం చేసుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయని ఇదే నిజమైతే ఒక మైనర్ బాలికను మోసం చేసిన వారి లో పోలీసులు కూడా ఒకరవుతారని విమర్శించారు. నిష్పక్ష పాతంగా పారదర్శకంగా కేసు విచారణ జరిపి నిందితులను రిమాండ్ చేయాలని కోరారు. ఇప్పటికే ఈ విషయంపై ఎస్సీ ఎస్టీ మానవ మహిళా కమిషన్లకు ఫిర్యాదు చేశామని త్వరితగతిన రిమాండ్ చేయని పక్షంలో తమ సంఘం ఆధ్వర్యంలో దశలవారీ నిరసన కార్యక్రమాలను చేపడతామని హెచ్చరించారు.

# రైతులు ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలి





## శాసన మండలి సభ్యులు బసవరాజు సారయ్య

**వరంగల్, అక్షిత బ్యూరో:**

రైతులు ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలని శాసన మండలి సభ్యులు బసవరాజు సారయ్య అన్నారు.మంగళవారం వరంగల్ జిల్లా నగర 43 వ డివిజన్ రంగశాయిపేటలో మూడు రోజుల పాటు నిర్వహిస్తూన్న రాష్ట్ర స్థాయి రైతు ఉత్పత్తిదారుల సంఘాల మేళాను ను ఎమ్మెల్సీ , రాష్ట్ర ఆయిల్ ఫెడ్ ఛైర్మెన్ జంగా రాఘవరెడ్డి జిల్లా కలెక్టర్ డా.సత్య శారద, కుడా ఛైర్మెన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి లతో కలిసి ముఖ్య అతిథి గా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భం గా ఏర్పాటు చేసిన సమావేశం లో ఎమ్మెల్సీ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రైతు పక్షపాతి అని, ఇచ్చిన మాటకు కట్టుబడి రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేసిన ఘనత సి ఏం కు దక్కుతుందని అన్నారు. ఇందిరమ్మ రాజ్యం లో రైతులు, మహిళలు, కార్మికులకు సంక్షేమ ఫలాలు దక్కుతున్నవని అన్నారు. కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల నుండి వివిధ పథకాల ద్వారా ఆర్థికంగా బ్యాంకు లింకేజీలు, రైతులు తక్కువ పెట్టుబడితో వినూత్నమైన సాంకేతిక పరిజ్ఞానం వినియోగించి అధిక రాబడి పొందే విధంగా నిష్ణాతులైన శాస్త్రవేత్తలు సాంకేతిక పరిజ్ఞానం ఈ మేళా లో అందిస్తారని, దేశంలోని చిన్న సన్నకారు రైతుల భేరసారాల శక్తిని మార్కెట్ లింకేజీని పెంచి వారిలో సాధికారత కల్పించడమే లక్ష్యంగా రైతు ఉత్పత్తిదారుల సంస్థలు ఏర్పాటుచేసి ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. నూతన సాంకేతిక పరిజ్ఞానం అందించి వివిధ వినూత్న వ్యవసాయ పద్ధతులను ప్రదర్శించడం ద్వారా తెలంగాణ రాష్ట్రంలోని ఎఫ్ పి ఓల వృద్ధి, అభివృద్ధిని ప్రోత్సహించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని, నిష్ణాతులైన శాస్త్రవేత్తలు సాంకేతిక పరిజ్ఞానం వ్యవసాయ పద్ధతులపై వివరిస్తారని తెలిపారు.రాష్ట్ర ఆయిల్ ఫెడ్ ఛైర్మెన్ జంగా రాఘవరెడ్డి, లిజిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తో పాటు ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఏ సి డిప్యూటీ ప్రాజెక్టు మేనేజర్ రామన్సింగ్ అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి పి జె టి ఏ యు డైరెక్టర్ జగన్మోహన్ రెడ్డి, అగ్రికల్చర్ జాయింట్ డైరెక్టర్ సుజాత, వ్యవసాయ అధికారి అనురాధ డి ఆర్ డి ఓ కౌసల్యాదేవి, రెడ్ పి సి ఓ రామ్ రెడ్డి, జిల్లా ఉద్యానవనాల ఆధికారి సంగీతలక్ష్మి, మార్కెటింగ్ అధికారి సురేఖ, స్థానిక కార్పొరేటర్ ఎదూరి అరుణ విక్టర్, 33 జిల్లాల రైతు ఉత్పత్తిదారుల సంఘాలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం అవగాహన సదస్సు




**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి.**

యువతకు స్వయం ఉపాధి అవకాశాలను కల్పించడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ సందర్భంగా యలమంచి ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ మియాపూర్ డివిజన్ లోని ప్రతి కాలనీ కు సందర్శించి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని మరియు అర్హులు అయిన ప్రతి ఒక్కరికి అందేలా చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 'రాజీవ్ యువ వికాసం' పథకాన్ని ప్రవేశపెట్టారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి వి.జగదీశ్వర్ గౌడ్ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఏప్రిల్ 5వ తేదీలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు సమర్పించాలని శేరిలింగంపల్లి నియోజకవర్గ యువతకు జగదీశ్వర్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి యలమంచి ఉదయ్ కిరణ్, డివిజన్ నాయకులు, యువజన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు నేరం

**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు మంగళవారం ఆకస్మికంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఖానాపూర్ పి సి పి ఎన్ డి టి స్కానింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు.ఖానాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రికార్డులను పరిశీలించి సిబ్బంది సమయపాలన, హాజరు పట్టికను పరిశీలించి తగు సూచనలు చేశారు.అనంతరం సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించి ఆరోగ్య మహిళా క్లినిక్ ద్వారా అందించు సేవల గురించి ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని తెలిపినారు ప్రతి ఉద్యోగి తన ఉద్యోగ ధర్మం ను నిర్వర్తిస్తూ ప్రజలకు సేవలు అందించాలని సమయపాలన పాటించాలని తెలిపినారు.ఎవరైనా విధుల పట్ల అలసత్వం, నిర్లక్ష్యం వహిస్తే వారిపైన కఠిన చర్యలు ఉంటాయని తెలిపినారు.అనంతరం నర్సంపేట లో మమత నర్సింగ్ హెూమ్, మల్లికా నర్సింగ్ హెూమ్, కరుణ శ్రీ హాస్పిటల్ లో ఉన్నటువంటి గర్భస్థ పిండ లింగ నిర్ధారణ కేంద్రాలలో పర్యటించి ఎవరైనా గర్భస్త లింగ నిర్ధారణ చేసినట్లయితే వారి పైన చట్టప్రకారము చర్యలు తీసుకుంటామని తెలిపినారు.ప్రతి ప్రైవేటు క్లినికులు, ఆసుపత్రులు తప్పనిసరిగా క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ ఆక్ట్ ప్రకారం రిజిస్ట్రేషన్ చేసుకొని అందులో నిర్వహించవలసిన రికార్డ్స్ లను సక్రమంగా నిర్వహించనట్లయితే వారి పైన తగిన చర్యలు ఫైన్స్ వేయబడనని తెలిపినారు.ప్రజలు లింగ నిర్ధారణ పరీక్షలకు ముందుకు రాకుండా ఆడ శిశువులను రక్షించాలని కోరుతూ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ కేంద్రాలలో పరీక్షలు చేయి గైనకాలజిస్టులు, రేడియాలజిస్టులు వారి కుటుంబ సభ్యులకు తగిన అవగాహన కల్పించి లింగ నిర్ధారణకు దూరంగా ఉంచాలని కోరినారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ అరుణ్ డాక్టర్ అర్చన, అనిల్ కుమార్, నాగరాజు, పాల్గొన్నారు.



# సమీకృత కలెక్టరేట్ నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి:

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్, అక్షిత బ్యూరో:**

సమీకృత కలెక్టరేట్ నిర్మాణ పనుల్లో వేగం పెంచి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు.మంగళవారం వరంగల్ నగరం లోని పాత ఆజంజాహి మిల్స్ గ్రౌండ్స్ లో16.7 ఎకరాల విస్తీర్ణంలో 80 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న జి ప్లస్ టు కలెక్టరేట్ భవన నిర్మాణ పనులను అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలిసి స్థాయిలో పనుల పురోగతిని బ్లూ ప్రింట్ మాప్ ప్రకారం పరిశీలించారు. సంబంధిత కాంట్రాక్టర్, ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడి వివరాలు ఆడిగి తెలుసుకోగా, భవన స్ట్రక్చర్, బ్రిక్స్ వర్క్, సివిల్ వర్క్బ ఫ్లోరింగ్ దాదాపు 60 శాతం పనులు పూర్తయ్యాయని, ఫినిషింగ్ పనులు పూర్తి చేయాల్సి ఉందని అధికారులు కలెక్టర్ కు వివరించారు. పురోగతిని రోజువారీగా అందించాలని సూచించారు. పనులను నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ వేగవంతంగా చేపట్టి 2025 సెప్టెంబర్ చివరి నాటికి పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి, ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, జిల్లా రోడ్ల భవనాల అధికారి రమేష్, డిఈ శ్రీధర్,కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ విశ్వ ప్రసాద్,ఏఈ శ్రీకాంత్, తసిల్దార్ ఇక్బాల్, ఏజెన్సీ ప్రతినిధి తదితరులు పాల్గొన్నారు.



# 1994- 95 బ్యాచ్ ఎస్ఎస్సి విద్యార్థుల విరాళం

**చేర్యాల (దుల్మిట్ట), అక్షిత ప్రతినిధి:**

దుల్మిట్ట మండల కేంద్రానికి చెందిన దుబ్బుడు రాములమ్మ జ్ఞాపకార్థంగా 1994- 95 ఎస్.ఎస్సి.సి బ్యాచ్ విద్యార్థులు మంగళవారం ధూల్మిట్ట హై స్కూల్ హెడ్మాస్టర్ అనుముల కరుణాకర్ రెడ్డి కి నగదుగా 30 వేల రూపాయలను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ ఈ సహాయాన్ని ఎస్.ఎస్సి. లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు అందజేయాలని హెచ్ఎం కు తెలిపినారు. ఈ కార్యక్రమంలో దుబ్బుడు నరసింహారెడ్డి, 1994-95 ఎస్ఎస్సి బ్యాచ్ విద్యార్థులు ప్రశాంత్ రెడ్డి, జి. సుధాకర్, రామకృష్ణరెడ్డి, హరికిషన్, వారి కుటుంబ సభ్యులు, మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ముట్టడించిన జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు

**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**

ఉద్యోగాలు ఇవ్వండి యువకుల చేతులకు సంకెళ్లు కాదు అనే నినాదంతో జాతీయ యువజన కాంగ్రెస్ ఉదయ భాను చిబ్ పిలుపు మేరకు, జనగామ జిల్లా డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి, తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడిశివచరణ్ రెడ్డిల పిలుపు మేరకు, మంగళవారం యువజన కాంగ్రెస్ అధ్యక్షుల ఆధ్వర్యంలో డిల్లీకి బయలుదేరి పార్లమెంట్ ను ముట్టడించడం జరిగింది. ఢిల్లీకి బయలుదేరిన వారిలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందిగ రాకేష్ కృష్ణ, జనగామ జిల్లాయువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చెట్కూరి కమలాకర్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అందే నాని బాబు ఉన్నారు. ఈ సందర్భంగా ఇరువురు మాట్లాడుతూ గత ఎన్నికల్లో కేవలం మాయ మాటలు చెప్పి గద్దెనెక్కిన బీజేపీ ప్రభుత్వం ఉద్యోగాలు అడిగితే విద్యార్థుల చేతులకు సంకెళ్లు వేసి లక్షలాది విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందని విమర్శించారు. ఈ కేంద్ర ప్రభుత్వ నియంత పాలనకు రాబోయే కాలంలో దేశ ప్రజలు కచ్చితంగా గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనగామ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మరబోయిన ప్రకాష్, చేర్యాల మండల యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ ఆరుట్ల వినీత్ బాబు, గౌడ్ పాల్గొన్నారు.

# కొత్త సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకుందాం

**పోకల వెంకటేశ్వర్లు**

**గరిడేపల్లి, అక్షిత ప్రతినిధి :**

శ్రీ విశ్వావసు నామ "ఉగాది" నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకుందామని టిపిసి మాజీ బోర్డు మెంబర్, భాజపా జిల్లా మాజీ ఉపాధ్యక్షులు పోకల వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం మండలంలోని పొనుగోడు గ్రామంలో శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో మహిళా భక్తులతో కలిసి ఉగాది పండుగ విశిష్టతను తెలుపుతూ ప్రచా రం నిర్వహించారు. మన సంస్కృతి సాంప్రదాయాలకు తలమానికంగా ఉగాది పంచాంగ శ్రవణం నిలుస్తుం దన్నారు. ప్రాశ్చాత్య విష సంస్కృతి వలయంలో చిక్కుకుని, మన తొలి పండుగ వేడుకలను విస్మరించి బ్రిటిష్ క్యాలెండర్ లోని జనవరి ఒకటో తారీఖున కొత్త సంవత్సరం అంటూ వేడుకలు జరుపుకునే దుస్థితి దౌర్భాగ్యకరమన్నారు. యావత్ భారతీయ సమాజం అనుసరిస్తున్నటువంటి పంచాంగ తిథి నక్షత్రాల ముహూర్త బలములను సూచించే ఉగాది పర్వదిన%శీ% రోజున అబ్బురపరిచేలా ఘనంగా కొత్త సంవత్సర జరుపుకుందామన్నారు. ఆనాడు వేకువజామునే మన ఇంటి ముంగిళ్లలో కల్లాపు చల్లి కొత్త సంవత్సర శ్రీ విశ్వావసు నామ ఉగాది నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్తూ ముగ్గులు పెట్టాలన్నారు. ఉగాది పచ్చడి, నైవేద్యాలను సేవించి, సాయంత్రం నాలుగు గంటలకు రామాలయంలో నిర్వహించే పంచాంగ శ్రవణం కార్యక్రమంలో అందరం పాల్గొందామన్నారు. లిఈ కార్యక్రమంలో బొలిశెట్టి వినోద, మలికంటి యశోద, బాల్తు వరమ్మ, , బాల్తు నాగమణి, తదితరులున్నారు.

# 6 గ్యారెంటీలను అమలు పరచాలి




## మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

**మిర్యాలగూడ, మార్చి 25 అక్షిత ప్రతినిధి :**

సిపిఎం ఆధ్వర్యంలో ఈనెల మొత్తం అన్ని గ్రామాల్లో, పట్టణ వార్డులలో, ప్రజా పోరు కార్యక్రమాలు నిర్వహించి ప్రజా సమస్యలు తెలుసుకోవడానికి నిర్వహించిన సర్వేలో వచ్చిన సమస్యలు పరిష్కారం కోసం మంగళవారం సిపిఎం ఆధ్వర్యంలో మిర్యాలగూడ పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించి తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి తహసిల్దార్ ఎన్. హరిబాబుకు వినతిపత్రం సమర్పించారు. ధర్నాలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ గత 12 సంవత్సరాల నుండి మిర్యాలగూడ నియోజకవర్గంలో ఒక్క ఇల్లు కూడా పంపిణీ చేయడం జరగలేదని, గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను ఈ ప్రభుత్వం చేయకుండా తక్షణమే అర్హులైన పేదల అందరికి ఇం దిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని మిర్యాలగూడ పట్టణంలో ఆలగడప, కొత్తగూడెం, లావుడితండాలలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇళ్లను వెంటనే లబ్ధిదారులకు అందించాలని, మౌలిక సదు పాయాలు కల్పించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఇళ్ల స్థలాలు లేని వాని పేదవాళ్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారికి ప్రభుత్వ ఇల్లు స్థలాలను కొనుగోలు చేసి ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇవ్వాలని వారు ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఎన్నికల్లో హామీ ఇచ్చినటువంటి ఆత్మీయ భరోసా కార్యక్రమాన్ని భూమి లేని పేదలకు అందరికీ అందించాలని అందులో ఎటువంటి నిబంధనలను విధించరాదని వారు కోరారు. ఇంకా రాష్ట్రంలో రుణమాఫీ, రైతు భరోసా పడనటువంటి రైతులు చాలామంది ఉన్నారని ఏకకాలంలో వారందరికీ రుణమాఫీ రైతు భరోసా ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేకపోతే రైతాంగంతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని వారు చెప్పారు. ప్రస్తుత ఎండాకాలం సీజన్లో వరి ధాన్యం అమ్ముతున్న రైతాంగానికి గిట్టుబాటు ధర ఇవ్వడం లేదని తక్షణమే ప్రతి రైతుకు కింటాకు 2,800 గిట్టుబాటు ధర ఇవ్వాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఆరు గ్యారంటీలు పూర్తిగా అమలు చేయాలని ప్రతి ఇంటికి ప్రతి సంక్షేమ పథకం అందాలని అందులో ఎటువంటి రాజకీయ జోక్యం ఉండరాదన్నారు. పట్టణంలో డ్రైనేజ్ సమస్య ఎన్నో సంవత్సరాల నుండి పట్టిపీడిస్తుందని వాటిని వెంటనే పరిష్కారం చేయడం కోసం అధికార యంత్రాంగం మొత్తం కృషి




చేయాలని కోరారు. డంపింగ్ యార్డ్ నుంచి వెలవడుతున్న విషవాయువులు వలన చుట్టుపక్కల గ్రామాల వాళ్ళు తీవ్రమైన ఇబ్బంది పడ్డమే కాకుండా అనారోగ్యాల బారిన పడుతున్నారని దాని పరిష్కారం చేయడం కోసం మంత్రులు, ప్రజాప్రతినిధులు అధికారులు డంపింగ్ యార్డ్ ను సందర్శించి దానికి పరిష్కారం మార్గాన్ని కనుక్కోవాలని వారు సూచించారు. మిర్యాలగూడ పట్టణంలో బస్తి దవఖాన ఏర్పాటు చేసి ప్రభుత్వ వైద్యాన్ని పేదలకు అందించాలన్నారు. సమావేశంలో సిపిఎం కార్యదర్శివర్గ సభ్యులు వేరే పల్లి వెంకటేశ్వర్లు సిపిఎం మండల కార్యదర్శి రవి నాయక్, వన్ టౌన్ కార్యదర్శి మల్లు గౌతమ్రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు రాగిరెడ్డి మంగారెడ్డి, నాయకులు, గాదె పద్మమ్మ, తిరుపతి రామ్మూర్తి, సత్యనారాయణరావు, పిల్లుట్ల సైదులు, కోడిరెక్క మల్లయ్య, కందుకూరు రమేష్ బాబు, కన్నెగంటి రామకృష్ణ, వాడపల్లి రమేష్, మాధవరెడ్డి, నగేష్, ఆశీర్వాదం, అరుణ, వస్కుల సూర్యం, అప్పారావు, కొనరెడ్డి వెంకటరెడ్డి, జ్యోతి, కరీం పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం పథకంలో రేషన్ కార్డు లేని వారికి దరఖాస్తు చేసే అవకాశం కల్పించాలి

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకంలో రేషన్ కార్డు లేని కారణంగా ఎస్సీ ఎస్టి బిసి మైనార్టీలు ఎంతోమంది నష్టపోతున్నారని రేషన్ కార్డుతో సంబంధం లేకుండా అప్లై చేసే అవకాశం కల్పించాలని ఖమ్మం జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డికి తెలంగాణ జన సమితి పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. ఈ వినతి పత్రం అందించిన కార్యక్రమంలో తెలంగాణ జన సమితి పార్టీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సర్దార్ హుస్సేన్ భట్టు రాజేందర్ ఖమ్మం నగర అధ్యక్షులు బెల్లంకొండ నాగేశ్వరావు జిల్లా నాయకులు రామాచారి తదితరులు పాల్గొన్నారు.

